జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 8 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :205 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967


శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 ၊ సూర్యాస్తమయం: 6.24 చంద్రోదయం: 1.46 ၊ చంద్రాస్తమయం: 2.20 తిథి: బహుళ దశమి ఉ. 11.13 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి మ. 3.18 వరకు, తదుపరి మృగశిర యోగం: ధృవం ఉ. 8.23 వరకు, తదుపరి వ్యాఘాతం తె. 5.20 వరకు, తదుపరి హర్షణం కరణం: భద్ర ఉ. 11.13 వరకు, తదుపరి బవ రా. 10.00 వరకు, తదుపరి బాలువ


Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు



- 'ఆత్మనిర్భర్ భారత్' కల సాకారానికి ఇదొక మూలస్తంభం
- సోషల్ మీడియాలో మరో కొత్త వీడియో విడుదల చేసిన మోదీ
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపు
- దేశంలోని నేతన్నల కుటుంబాలకు మద్దతివ్వాలని సూచన
- చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది

## ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి



- లోక్‌సభలో కేంద్రం స్పష్టం
- పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందన్న విదేశాంగ శాఖ
- పహల్గాం దాడికి బదులుగా కఠినమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపిన జైశంకర్

## ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య



- ఇది ప్రజల వాహనాలను నాశనం చేస్తోంది: రాహుల్
- ఈ 20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్
- వాహనాలు నాశనమవుతున్నాయని రాహుల్ మండిపాటు
- ప్రజల డబ్బును కేంద్రప్రభుత్వం లూటీ చేస్తోందని విమర్శలు




## రెండు రోజులు.. పిడుగులతో కూడిన వర్షాలు

అమరావతి

ఉపరితల ఆవర్తన ప్రభావంతో 24 గంటల్లోపు వాయువ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండురోజులు రాష్ట్రంలో మేఘావృతమైన వాతావరణంతోపాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్లు, పోల్స్ , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని సూచించారు. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40-50 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు తగి న జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోలవరం, విశాఖ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది




- మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
- చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం
- చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

చీరాల

బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా - మిగతా3లో

## భయపడొద్దు, నేనున్నాను

- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన





## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు

# ఏపీలో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజు



- 21 రోజుల్లోగా బాధితులకు న్యాయం అందించాలన్న అలాంటి లక్ష్యాన్ని కూడా ఈ ప్రభుత్వం విమర్శించడం మరింత బాధాకరం
- ఆ లక్ష్యం వెనుక ఉద్దేశం ఒక్కటే, దర్యాప్తులో జాప్యం ఉండకూడదు
- విచారణలో ఆలస్యం ఉండకూడదు. మహిళలు, చిన్నారులపై నేరాలను అత్యంత ప్రాధాన్యతతో వేగంగా విచారించాలి
- నేరం చేస్తే చట్టం వేగంగా, కఠినంగా స్పందిస్తుందనే భయం నేరస్తుల్లో ఉండాలి

తాడేపల్లి

"దిశ"ను ఉపసంహరించుకోవటంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను.. రాజకీయ ఈర్ష్యతో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. "మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి - మిగతా3లో



## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

# డీఎస్సీపై అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు

- అక్టోబరులో మరో నోటిఫికేషన్: పాఠశాల విద్యాశాఖ
- డీఎస్సీలో ఎంపికైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పోస్టు రానివారు వచ్చే డీఎస్సీకి బాగా చదవాలని విజ్ఞప్తి చేస్తున్నాం
- అక్టోబరులో మరో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్న తమీమ్ అన్సారియా



అమరావతి

మెగా డీఎస్సీ-2025 నిర్వహణపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలు, ఆరోపణలను అభ్యర్థులు ఎవరూ నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వ ఉన్నతాధికారులు మూడుసార్లు స్పష్టమైన వివరణ ఇచ్చినప్పటికీ, ఇంకా దుష్ప్రచారం సాగుతుండటంతో మరోసారి క్లారిటీ ఇస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంతోషి పార్వతి, వీవీవీ భాస్కర్ రెడ్డి అనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని వివరించారు. జోన్-1 ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో 2 ఖాళీలు ఉండగా, హారిజాంటల్ రిజర్వేషన్ నిబంధనల మేరకే అర్హులైన అభ్యర్థికి కేటాయించామని, కడపకు చెందిన భాస్కర్ రెడ్డికి 68వ ర్యాంకురాగా, మొత్తం 8 ఖాళీల్లో చివరి పోస్టు హారిజాంటల్ రిజర్వేషన్ కింద జుబో అభ్యర్థికి దక్కిందని కేస్ స్టడీలతో సహా వెల్లడించారు. డీఎస్సీ-2025ని - మిగతా3లో

## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్-జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబైలో జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. "నిరసనలు తెలుపుతున్న జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది, వారికి నిరసన తెలిపే హక్కు ఉంది" అని మోహన్ భగవత్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి మార్గదర్శిగా ఉన్న భగవత్ మాటలను ఆ పార్టీ నాయకత్వం వినాలని హితవు పలికారు. గతంలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరిగినప్పుడు బీజేపీ నేత నితిన్ నబిన్ ఆందోళనకారులను 'వైరస్' అని, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదుల బీ టీమ్' అని వ్యాఖ్యానించిన విషయాన్ని అభిజిత్ దీప్కే గుర్తు చేశారు. వారి మార్గదర్శి మాటలనే బీజేపీ నేతలు ఖాతరు చేయకపోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ అంశంపై మోహన్ భగవత్ నేరుగా బీజేపీ నాయకత్వంతో మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భిన్నమైన వైఖరులు విస్తృత సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత విభేదాలను సూచిస్తున్నాయని అభిజిత్ దీప్కే పేర్కొన్నారు. తమ పార్టీ ఏ రాజకీయ భావజాలానికి కట్టుబడి ఉండదని, కేవలం దేశం, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బృందంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## భయపడొద్దు, నేనున్నాను:

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం




విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 (ఖీజ=ూ)పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది. అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. ముంబైలోని సునేత్ర పవార్ అధికారిక నివాసం 'దేవగిరి'లో గురువారం ఈ భేటీ జరిగింది. ఆమె కుమారుడు, ఎన్సీపీ నేత పార్థ్ పవార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మంతనాలు జరిపినట్లు ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో తన భర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సునేత్ర పవార్, ప్రశాంత్ కిశోర్‌తో భేటీ కావడం ఇది రెండోసారి. ఈ భేటీపై మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ బవాన్‌కులే స్పందించారు. "కూటమిలో చీలికలు తెచ్చే ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఇది ఎన్సీపీ అంతర్గత వ్యవహారమే అయినప్పటికీ, మహాయుతిలోని భాగస్వామ్య పక్షాలన్నీ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని, మిత్రపక్షాలను ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బీహార్‌లోని బంకిపూర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం గమనార్హం. గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న బంకిపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిశోర్ గెలుపొందిన నేపథ్యంలో, ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపైనే చర్చించినట్లు ఎన్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఇందిరానగర్‌లో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్



**ప్రజాజ్యోతి సి.కె. దిన్నె** సి.కె. దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం సాయంత్రం పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు సి.కె. దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పోలీసులు కాలనీలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలు, కాలనీల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు కోరారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు, పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

## జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

**న్యూఢిల్లీ :** అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది.అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది.మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.


## నేతన్న సేవ' పథకం లబ్ధిదారులకు 25 వేలు ఖాతాలో జమ- మండల అధ్యక్షులు కాసింవళి



నందవరం, అగస్ట్ 07 (ప్రజాజ్యోతి ):చేనేత కళాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి మండల అధ్యక్షులు కాశీం వలి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మిగనూరు నియోజ వర్గం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్కటిగా ప్రజల్లోకి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. చేనేత నేతన్న పథకం నందవరం మండలం 230 మంది చేనేత లబ్ధిదారులకు 57 లక్షల 50 వేల రూపాయలు నేరుగా ఖాతాలోకి జమవుతున్నాయని తెలిపారు. చేనేత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. 'నేతన్న సేవ' కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే చేనేత పెన్షన్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## పెనుమదంలో అమ్మవార్లకు మహిళా భక్తుల ఆషాడం సారె సమర్పణ.





**పోడూరు.ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 7.** పోడూరు మండలం పెనుమదంలో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ చల్లాలమ్మ గంట్లమ్మ ధనకొండ్లమ్మ పోలేరమ్మ గోగులమ్మ అమ్మవార్లకు శుక్రవారం మహిళా భక్తులు ఆషాడం సారెను సమర్పించారు. తొలుత గ్రామంలోని ఆయా ప్రాంతాల నుండి మహిళా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవార్ల పూరి గుడి సెంటర్ కు చేరుకున్నారు. అక్కడి నుండి వివిధ రకాల స్వీట్స్ తో కూడిన సారె, పసుపు నీళ్ల బిందెలు, బెల్లం పానకాలు, అరటి గెలలు, పసుపు కుంకుమ, చీరలు జాకెట్ ముక్కలు అమ్మవార్లకు సమర్పించడానికి మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవార్ల ప్రధాన ఆలయాల వద్దకు చేరుకున్నారు. అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు జరిపిన తరువాత సారెను సమర్పించారు. అనంతరం భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాదాలు అందచేశారు. భక్తులు వెళుతున్న దారి పొడవునా అమ్మ వార్ల నామస్మరణతో గ్రామ ప్రజలు పులకించారు. స్థానిక గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు యువత పాల్గొని అమ్మవారి సారె సమర్పణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రైతన్న మీకోసం - ఎలి నీనో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం



**దువ్వూరు,ఆగస్టు07 ( ప్రజా జ్యోతి )** రైతన్న మీకోసం - ఎలి నీనో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రభావం వలన ప్రస్తుతం సాగుచేసిన పంటలు మరియు సాగు చేయు పంటల ప్రణాళిక గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమం అన్ని రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులు సాగు చేసిన పంటల పరిస్థితి తెలుసుకొని ఎలి నినో నివారణ చర్యలు గురించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.గత రెండు రోజులుగా మంచి వర్షాలు కురుస్తున్నాయి.కావున ప్రస్తుత పైర్లు ఒక వారం పది రోజుల వరకు ఇబ్బంది పరిస్థితులు ఉండవని బోర్ల కింద సాగు చేసిన పైర్లు డ్రిప్పు మరియు స్ప్రింకలర్స్ ద్వారా నీటిని అందించాలని.నీటి పొదుపు పాటించాలని కేసీ కెనాల్ కు నీటి విడుదల ఇంకా మనకు అధికారికంగా ప్రకటన రాలేదని.కావున వర్షాధారం కింద సాగు చేసే పంటలు రైతులు మినుము జొన్న కంది పెసర తదితర పంటలు సాగు చేసుకోవాలని.ఉద్యాన అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యాన పంటలను ఎలా బెట్ట నివారణ చర్యలు తీసుకోవాలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది రాత ప్రభుత్వ పథకాలు రైతులకు వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకుడు మనోజ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చింతకుంట చెరువుకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుట్టా





**దువ్వూరు,ఆగస్టు07 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని చల్లబసాయపల్లె వద్ద ఎస్ఆర్--1 డ్యాం నుంచి చింతకుంట చెరువుకు 100 క్యూసెక్కుల నీటిని శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది తగినంత వర్షపాతం లేకపోవడం, అలాగే ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత గణనీయంగా తగ్గిందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ వ్యవసాయం చేపట్టాలని, తద్వారా ఎక్కువ మంది రైతులు నీటి ప్రయోజనం పొందగలరని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, సాగునీటి నిర్వహణ మరియు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**ఇంటింటికి టీడీపీ కార్యక్రమం :** అనంతరం మనేరాంపల్లె గ్రామంలో ఇంటింటికి టీడీపీ ప్రచారం కార్యక్రమం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, వారి సమస్యలను స్వయంగా ఆలకించారు.గ్రామస్థులు పలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ, ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెదేపా అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణ రెడ్డి, పట్టణ పార్టీ పాపినేని రాంబాబు, కారపు రెడ్డి సంజీవ రెడ్డి, హుస్సేన్ సా, శెట్టి నాగరాజు మరియు నాయకులు, ప్రజాప్రతినిధులు,బూత్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మన్యం బంద్‌ను విజయవంతం చేయాలి

### -- ఐద్వా మండల కార్యదర్శి గుడం బుచ్చమ్మ

### ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం







**కూనవరం, ఆగస్టు 7: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 8న నిర్వహించనున్న మన్యం బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి గుడం బుచ్చమ్మ పిలుపునిచ్చారు. కూనవరం మండలం బొజరాయిగూడెం గ్రామంలో నిర్వహించిన మహిళా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కూనవరంలో నిర్వహించే ఆదివాసి జాతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రతి ఆదివాసి మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా బొజరాయిగూడెం గ్రామ మహిళలు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాన్ని మహిళా సంఘం సభ్యుల చేత ప్రారంభించారు.అలాగే రేగులపాడు, బురదగూడెం గ్రామాల్లో జరిగిన ఐద్వా మహిళా సంఘం సమావేశాల్లో కూడా గుడం బుచ్చమ్మ మాట్లాడుతూ, ఆగస్టు 8న జరిగే మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని, ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాల్లో మహిళలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మహిళా సంఘం నాయకులు బొగ్గ సుబ్బమ్మ, బొగ్గ సమ్మక్కతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీల్ కుదిరితే పోస్టులు ఇచ్చేస్తారా?



**-- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాల్సిందే.**
**-- తక్షణం మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.**
**=- రెండవా రోజు యువజన, బీసీ సెల్ దీక్షల్లో**
**-- వైసీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి**

**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** పరీక్షలు రాయకపోయినా..అర్హత లేకపోయి నా..డీల్ కుదుర్చుకుంటే పోస్టులు ఇచ్చేస్తారా? అంటూ వైఎస్ఆర్‌సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి ప్రశ్నించా రు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని, తక్షణం సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యో గుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల ని డిమాండ్ చేస్తూ వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు వై. వెంటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మునిసిపల్ కార్యాలయం ఎదుట రెండవా రోజు యువజన, బీసీ సెల్ ఆధ్వర్యంలో దీక్షల కు కూర్చున్న నాయకులకు మంజునాథ్ రెడ్డి పూలమా లలు వేసి దీక్షను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా యువ నేత మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కష్టపడి చదివిన అభ్యర్థు లకు డీఎస్సీ నియామకాల్లో అన్యాయం జరిగిందన్నారు. డబ్బున్న వాళ్లు డీల్ కుదుర్చుకుని పోస్టులు దక్కించుకున్నారని ఆరోపించారు. డీఎస్సీ అక్రమాలపై సాక్ష్యాధా రాలతో వైఎస్ఆర్‌సీపీ బహిర్గతం చేస్తే అధికార పార్టీ నేతలు మాత్రం మాటలదాడి చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. డీఎస్సీ నోటిఫి కేషన్ ఇచ్చాక నియామకా లకు సంబంధించి మెరిట్ లిస్ట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంక్ ఎలా వచ్చిందని, ఆ తర్వాత ఆ డేటా కూడా ఎందుకు తొలగించారని అన్నారు. డీఎస్సీ ప్రక్రియకు సంబంధించిన జీవో 4, 47 నియామకాల ప్రక్రియ పూర్త య్యే సమయంలో తీసుకొ చ్చిన జీవో 56పై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదన్నారు. పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించేట ప్పుడు ఒక నిబంధన, ముగిసే సమయంలో మరో నిబంధన ఎందుకు తేవాల్సి వచ్చిందన్నారు. విద్యార్థు లకు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల సమయంలో జాబు రావాలంటే బాబు రావాలని.. ఇంటికో ఉద్యో గం అంటూ చంద్రబాబు ప్రచారం చేసి అధికారంలోకి రాగానే మోసం చేశారన్నా రు. మళ్లీ 2024 ఎన్నికల్లో కూడా 20 లక్షల ఉద్యోగాలు లేనిపక్షంలో ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి అంటూ చంద్రబాబు హామీ ఇచ్చి చివరకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. 25 నెలలకు గాను ప్రతి నిరుద్యోగికి రూ.75 వేలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువత, నిరుద్యోగుల సమస్యలపై అన్ని సంఘా లతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అక్రమ కేసులకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ పట్టణ, మండల అధ్యక్షులు,అనుబంధ విభాగల అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ లు,పార్టీ శ్రేణుల కు, నాయకులకు కార్యకర్తలు, అభిమానులు, యువకులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ఈగల్ అవగాహన కార్యక్రమం




**శంకవరం: ఆగస్టు 7 (ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని గొంది కొత్తపల్లి గ్రామంలో “ఈగల్ పల్లెబాట” కార్యక్రమంలో భాగంగా వి.బి.జి-ఆర్.ఏ.ఎం-జి ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే తీవ్ర ప్రభావాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండి వారికి సరైన మార్గదర్శనం చేయాలని కోరారు.అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది సూర్య చక్ర, ధర్మతేజ, ఏపీవో శ్రీనివాస్ గారు, గ్రామ పెద్దలు, మండల తెలుగుదేశం పార్టీ నేత ఈగల దేవుళ్లు గారు, గ్రామ తెలుగుదేశం పార్టీ నేత ఈగల త్రిమూర్తులు గారు, ఫీల్డ్ అసిస్టెంట్ కలగని వెంకటరమణ గారు, స్కూల్ చైర్మన్ పళ్ళ ఎర్రయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు.. చేతల్లో సంక్షేమం

**తక్కువ ధరకు బియ్యం అమ్మకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ**



**ఎమ్మిగనూరు, ఆగస్టు 07(ప్రజా జ్యోతి ):** ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరలకు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు ముగతి రోడ్డులోని కోఆపరేటివ్ స్టోర్స్ రైస్ మిల్‌లో ఆగస్టు నుంచి తక్కువ ధరకు బియ్యం అమ్మకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్‌లో బియ్యం విక్రయాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టీమ్ (బీపీటీ) బియ్యం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.62 ఉండగా ప్రత్యేక కౌంటర్‌లో రూ.52కే, రా బియ్యం మార్కెట్ ధర రూ.58 ఉండగా రూ.50కే విక్రయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లలో ప్రత్యేక బియ్యం కౌంటర్లు, 500 రైస్ మిల్లర్ల విక్రయ కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ధరల భారాన్ని తగ్గించి ప్రతి కుటుంబానికి ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ సంక్షేమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. రైస్ మిల్లర్ల అభివృద్ధి, మిల్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,ఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కే మల్లయ్య, సభ్యులు, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు అల్తాఫ్, సభ్యులు, టీడీపీ మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

'నేతన్న సేవ' పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు, అగస్ట్ 07(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని కుర్ని కమ్యూనిటీ హాల్ లో 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి పాల్గొని 'నేతన్న సేవ' పథకాన్ని ప్రారంభించారు. తొలుత పద్మశ్రీ మాచాని సోమప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, చేనేత కళాకారులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కళాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. 'నేతన్న సేవ' కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే చేనేత పెన్షన్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మిగనూరు చేనేత రంగ అభివృద్ధికి వీవర్స్ శాల, బనవాసిలో సమీకృత హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు, స్థానిక చేనేత ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం తేరు బజార్ చేనేత వర్క్‌షెడ్‌లో కళాకారులతో కలిసి సహపంక్తి భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డా ఏ సిరి,చేనేత శాఖ అధికారులు, కుర్ని కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ నాయకులు, కూటమి నేతలు, చేనేత కళాకారులు, మాస్టర్ వీవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మాచాని సోమనాథ్

**సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ,**

**పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం**



**ఎమ్మిగనూరు, అగస్ట్ 07(ప్రజా జ్యోతి ):** జాతీయ చేనేతల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ తన స్వగృహంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కో-కన్వీనర్ గురురాజ్ దేశాయ్ హాజరై చేనేత కార్మికులకు జాతీయ చేనేతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నరాలతో దారాలు, రక్తంతో రంగులు తో చేనేత రంగం భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని, చేనేత వృత్తిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రజలు పెంచడం ద్వారా ఈ రంగానికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. చేనేత కళాకారుల కృషి వల్లే భారతీయ సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి సవిత చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, చేనేత కార్మికులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర, సీనియర్ న్యాయవాదులు మల్లికార్జున, పాల్గొని జాతీయ చేనేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలందు సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం జరుగును






**డోన్ ( ప్రజా జ్యోతి )ఆగస్టు7** ప్రభుత్వ డిగ్రీకళాశాల యందు వివిధ సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం విజయభారతి తెలిపారు అంతేకాకుండా బోటనీ, కంప్యూటర్ సైన్స్, లైబ్రరీ సైన్స్, గణితం, కామర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టులలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ కోసం హరులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అభ్యర్థులు ాజు/చీజు లేదా ్రాఎణ అర్హత కలిగి ఉండాలని ఇంటర్వ్యూలు 2026 ఆగస్టు11వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డోన్ లో నిర్వహించబడతాయని చెప్పారు అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అసలు ధ్రువపత్రాలు, జిరాక్స్, ప్రతులు, తాజా భయా డేటాతో పాటు సంబంధిత సబ్జెక్టులో డెమో క్లాస్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కాలేజీలో చేరే విద్యార్థిని, విద్యార్థులకు 2రొూఅస్థ్రతీఖదీఛ్ఖుశ్రీఅశీఅచీ జజఖఅట్ ఉన్నది కళాశాలలో చేరే విద్యార్థులనుచీఛ్అశీఖుశ్రీ ఝుఎవ్ జశీతీజూంలోఝుఎవ్ జుఅతీశీశ్రీశ్రీ చేసుకోవడం జరుగుతుంది, కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత స్టడీ మెటీరియల్ ఇస్తాం, అమ్మాయిలకు హాస్టల్ సౌకర్యం కల్పించబడును, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల కోసం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ అండ్ జెకేసి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన కంపెనీలచే ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించబడును, ్రాఎణ, ఖ+జఅవ్,ాాజు అర్హతలు కలిగి ఏపిపిఎస్సీ ద్వారా నియమించబడిన (లెక్చర్స్ )అధ్యాపకులచే బోధనఇవ్వబడును, విశాలమైన తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు రీడింగ్ రూమ్, లైబ్రరీ, విశాలమైన క్రీడా మైదానం, విద్యార్థిని విద్యార్థులు జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న పథకాలు సాధించడానికి అవసరమైన శిక్షణ ఇవ్వబడును, దాతల సహాయంతో మధ్యాహ్నం ఉచిత భోజనం కల్పించబడును, విద్యార్థినిలకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించబడును, సంపూర్ణ మూర్తి మత్వ వికాశానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది జాతీయ దినోత్సవ కార్యక్రమాలు వెల్కమ్ ఫేర్వెల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించబడతాయి, కనుక ప్రతి గ్రామ టౌన్ విద్యార్థి విద్యార్థినీలు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో చేరాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి, మరియు వైస్ ప్రిన్సిపాల్,తెలిపారు,

## చేనేతలకు రూ.179 కోట్ల ఆర్థిక సాయం విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**కొత్తపేటలో నేతన్న సేవలో పథకం ప్రారంభం**

**చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ**




**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటపాలెం మండలం కొత్తపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతన్న సేవలో' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 71,536 చేనేత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున మొత్తం రూ.179 కోట్ల ఆర్థిక సహాయాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చేనేత కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని హామీలను కూడా అమలు చేస్తున్నామని, అందుకు నేతన్న సేవలో' పథకమే నిదర్శనమని పేర్కొన్నారు. ఒకప్పుడు మినీ ముంబై గా పేరొందిన చీరాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.27 లక్షల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 50 ఏళ్లకే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కింద నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, మౌలిక వసతుల కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లాలో నిర్వహించడం ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ స్టాల్‌లో 127 అర్జీలు నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, పార్థసారధి, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## గోదావరి,వరదల సమయంలో పోలీసులసేవలు అద్భుతం!..

**నూతన పోలీస్ స్టేషన్ సేవలు అందుబాటులోకి తేవాలి!..**

**ఎస్పీ,కి వినతిపత్రం!..**

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,ఆగస్టు7(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గోదావరి,వరదల సమయంలో పోలీసులు సమయస్ఫూర్తిలో విధులు నిర్వహించి,అద్భుతమైన సేవలు అందించారని,నూతనంగా నిర్మించిన వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి,పోలీస్ స్టేషన్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని చింతూరు,ఏ.ఎస్పీ,కి వినతిపత్రంసమర్పించామని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పేర్కొన్నారు. శుక్రవారం ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ,చింతూరు ఏ.ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని, కలిసివరదలసమయంలో పోలీస్డిపార్ట్మెంట్, సమయస్ఫూర్తితో పని చేసిందని, అందుకుమండల ప్రజలతరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. వరరామచంద్రాపురం, మండలంరేఖపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ త్వరితగతిన ప్రారంభోత్సవం చేయాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. పోలీసు స్టేషన్,వరరామచంద్రాపురం,ప్రజలకు అందుబాటులో ఉంటే రక్షణ కవచంగా ఉంటుందన్నారు. పోలీసు వ్యవస్థ మండలప్రజలకు అందుబాటులో రావాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బోర్రా నరసింహారావు,చంద్రశేఖర్,కోట్ల బాలయ్య బింగి విష్ణుమూర్తి, ఆదినారాయణ,వెంకన్న, కృపారావు,మురళి,కె.వి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారొత్సవాలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గార్లగుండమండ పరిధిలోని ఇల్లూరు గ్రామపంచాయతీలో ఇల్లూరు సెంటర్ లో ఆగష్టు- 6 పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని ఇ.సి.డి.ఎస్ సుపర్ వైజర్ విష్ణువర్ధిని సుచించారు. గురువారం తల్లిపాల వారోత్స వాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతు ప్రతి గర్భిణి కాన్పు అయిన వెంటనే బిడ్డకు ముర్రపాలు ఇవ్వాలని సూచించారు. 6 నెలలు నిండేత వరకు ప్రతి తల్లి తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ససపర్ వైజర్ విష్ణు వర్షిణి అంగనవాడి కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.

## మన్యం బంద్ కు ఎఐకెఎంఎస్ మద్దతు



**బుట్టాయగూడెం ఆగష్టు 07((ప్రజాజ్యోతి):-** ఈ రోజు జరిగే మన్యం బంద్ కు అఖిల భారత రైతుకులీ సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కారం రాఘవ తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన సమావేశంలో కారం రాఘవ మాట్లాడుతూ ఆదివాసీల భూమి హక్కులు,అటవీ హక్కులు,రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్,రక్షణలు,గిరిజన సంక్షేమ చట్టాలు సమర్థవంతంగా అమలు కావడం లేదని,దీనివల్ల ఆదివాసీల జీవనోపాధి,మనుగడ ప్రమాదంలో పడుతోందని ఆయన అన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టాలను కఠినంగా అమలు చేయాలి. రెగ్యులేషన్ 1/1959,రెగ్యులేషన్ 1/1970,ఇతర గిరిజన రక్షణ చట్టాలను పూర్తిగా అమలు చేయాలని ఆయన అన్నారు. జీవో నెంబర్ 3 స్థానం లో మరో కొత్త చట్టం తేవాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం పరిధిలో గిరిజనులు సాగులో ఉన్న భూములను ఆర్ అండ్ ఆర్ లో ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు,బ్రోకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ భూములు, అటవీ హక్కులు, సంప్రదాయ హక్కులను రక్షించాలని ఆయన అన్నారు. గిరిజనుల మనుగడకు భరోసా కల్పించే చర్యలు వెంటనే చేపట్టాలి చట్ట ఉల్లంఘనలకు పాడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అస్పుత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూపర్డెంట్ కి సీపీఎం వినతి



**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ అస్పుత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపర్డెంట్ కి వినతి ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి కి ప్రతిరోజు దాదాపు 8 మండలాలకు పైగా రోగులు వందలాదిమంది చికిత్స కొరకు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు అయితే ఈ మధ్యకాలంలో డిజిటల్ ఓపి మొదలుపెట్టా రు ఒక్క రోగికి ఆధార్ కార్డు చూపించి ఆన్లైన్ చేసి ఓపి చీటీ ఇవ్వడానికి దాదాపు పది నిమిషాలు పైబడి అవుతుంది గర్భిణీ మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఓపి చీటీ తీసుకొనేందుకు గంటల తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అందు కొరకు డిజిటల్ ఒపి ఆన్లైన్ చేసే వారి సంఖ్యను పెంచాలి, రాత్రి సమయంలో తప్పనిసరిగా గైనకాలజిస్ట్ డాక్టరు అందుబాటులో ఉంచాలి, ఆసుపత్రికి తగినంతగా స్టాఫ్ నర్సులను, ఎఫ్ఎంల సంఖ్యను పెంచాలి. మందుల కొరతను తీర్చాలి, రక్త పరీక్షల టెక్నీషన్ల సంఖ్య ను పెంచాలి, పాత ఎమర్జె న్సీ గేటు ఓపెన్ గా ఉంచా లని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సురేంద్ర, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు షబ్బీర్, షాష, అబ్దుల్లా, సూరి, ఉల్లిగప్ప, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శ్రేష్టం.......

**అవగాహన కల్పిస్తున్న**

**వైద్య సిబ్బంది......**



**చాగలమర్రి , ఆగస్టు 7 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** శిశువుకు తల్లి పాలే శ్రేష్టమని వైద్యులు తస్లీమా సుల్తానా అన్నారు. శుక్రవారం చిన్న వంగలి, కదిరి పురం తండా గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు తస్లీమా సుల్తానా, ఆరోగ్య విస్తరణ సహాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుట్టిన శిశువుకు ముర్రు పాలు పట్టినట్లయితే పౌష్టికాహారంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే పౌష్టికాహారం మాత శిశు సంరక్షణకు ఎంతో ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాణి అంగన్వాడి టీచర్లు రాణి, కులయమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో పాటు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఆర్‌డఆర్,ఇంటి విలువలకోసం విజ్ఞప్తి!..

టి.డి.పి అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..




**వి.ఆర్.పురం,ఆగష్టు7(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పెండింగ్ లోఉన్న ఆర్‌డఆర్,ఇంటి విలువలకు సంబంధించి,సర్వేలు వేగవంతం చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,విజ్ఞప్తిచేశారు.శుక్రవారం ఆయనమాట్లాడుతూ, ఐ.టీ.డీ.ఏ,ప్రాజెక్టుఅధికారి,చింతూరు కలిసి,వినతిపత్రం అందించామన్నారు.వి.ఆర్.పురం మండలంలో ఆర్‌డఆర్ మరియు పెండింగ్లో ఉన్న ఇంటి విలువలకు సంబంధించి,పూర్తి చేయాలని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ఐ.టీ.డీ.ఏ,ప్రాజెక్టు అధికారి, నిర్వాసితులకు త్వరత గతిన పెండింగ్లో ఉన్నబిల్లులనుపూర్తి చేస్తామనిహామీ ఇవ్వడం జరిగిందని,ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈవినతిపత్రం సమర్పించిన వారిలో వరరామచంద్రాపురం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని: వైస్సార్సీపీ జిల్లా ప్రధాకార్యదర్శి గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గుంతకల్లు పట్టణం మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం రెండో రోజు రిలే నిరాహార దీక్ష ప్రారంభమైంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్లు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో మాజీ మున్సిపల్ చైర్మన్ భవాని, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), వైస్సార్సీపీ మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షులు సుంకప్ప, పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసి లు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా గాదిలింగేశ్వర బాబు మాట్లాడుతూ దగా డిఎస్సి పై ప్రజా పోరాటం ప్రారంభ మైందని, నిజాయితీగా చదివిన నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరగాలి..విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఆధ్యాత్మిక శోభతో శ్రీ అనఘాష్టమి వేడుకలు.. పామిడిలో భక్తుల సందడి




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్యానుగ్రహంతో, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి ఆశీస్సులతో పామిడిలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం (ఆశ్రమం)లో గురువారం అష్టమి సందర్భంగా శ్రీ అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వ్రతం అనంతరం దత్త భక్తులకు అనఘా తోరం (రక్ష) అందజేసి, అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం శ్రీ అనఘా దత్తాత్రేయ భజన మండలి, పామిడి ఆధ్వర్యంలో నిర్వహించిన నామసంకీర్తన (భజన సేవ) ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గురునామ స్మరణలో లీనమయ్యారు.ఈ కార్యక్రమంలో వ్రత ప్రధాన కర్తలుగా ఎన్.ఎస్.ఎం. సీతమ్మ (కీ.శే. ఎన్.ఎస్.ఎం. జ్ఞానమూర్తి ధర్మపత్ని) మరియు కుటుంబ సభ్యులు సేవలందించారు. అలాగే వ్రత ప్రధాన సేవ, అన్నదాన సేవకర్తలుగా ఎం.హెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీమతి ఎం.హెచ్. సుకన్య మరియు వారి కుటుంబ సభ్యులు విశేషంగా సేవలందించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, సేవకర్తలకు శ్రీ శ్రీ గురు దత్త సేవా సమితి, శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం (ఆశ్రమం), పామిడి కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలి..

# ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ...

### ఎంపీపీ పర్వత రాజబాబు...

**శంఖవరం: ఆగస్టు 7, (ప్రజా జ్యోతి న్యూస్)** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటించి వారికి అవగాహన కల్పిస్తూ తగు చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షులు పర్వత రాజబాబు అన్నారు. స్థానిక పర్వత సుబ్బయ్యమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం ఆస్పత్రి చైర్మన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) పర్వత రాజబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి, ఆస్పత్రి భూముల పరిరక్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ శంఖవరం గ్రామంలోని సర్వే నంబర్ 16/2లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మొత్తం 4.65 సెంట్ల భూమి నమోదై ఉందని, అందులో 2.33 సెంట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలకు గురికాకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆస్పత్రికి సంబంధించిన ఖాళీ భూమిని ప్రభుత్వ నిబంధనల మేరకు బహిరంగ వేలం ద్వారా వినియోగంలోకి తీసుకువచ్చి, ఆ ద్వారా వచ్చే ఆదాయాన్ని పూర్తిగా ఆస్పత్రి అభివృద్ధి, రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పరిసరాల అభివృద్ధికి వినియోగించేలా అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ఆస్పత్రి భూముల పరిరక్షణ, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అంశాలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ( డి ఎం హెచ్ వో ) దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ అంశాలపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారని త్వరలోనే అవసరమైన పరిపాలనా అనుమతులు నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్పత్రి ప్రాంగణానికి రక్షణ గోడ లేకపోవడంతో భూముల ఆక్రమణలు, అనధికార ప్రవేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అధికారులను కోరారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయితే ఆస్పత్రి ఆస్తుల భద్రతతో పాటు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణపై పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవడం, జ్వరం, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, చిన్నపాటి లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆస్పత్రిలోనే పరీక్షలు చేయించుకునేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పంచాయతీలతో సమన్వయం చేసుకుని నిర్వహించాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కమిటీ





కట్టుబడి పనిచేస్తుందని ఎంపీపీ పర్వత రాజబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ సూరిబాబు, డిప్యూటీ ఎంపీడీవో నాగలక్ష్మి, మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎస్. రాజీవ్ కుమార్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ పరిష్కారంలో కలెక్టర్ వినోద్ కుమార్‌కు సీఎం అభినందనలు

### ప్రభుత్వ సేవల అమలులో జిల్లా పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి

**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పీజీఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి సమర్థవంతంగా పరిష్కరిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రశంసించారు.12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేటపాలెం మండలం కొత్తపేటలో చేనేత సేవా పథకాన్ని ప్రారంభించిన అనంతరం, జిల్లాలో ప్రభుత్వ సేవల అమలు, ప్రజల స్పందన, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సగటుతో పోలిస్తే బాపట్ల జిల్లాలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కార శాతం మెరుగ్గా ఉందని పేర్కొంటూ, ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను అభినందించారు. జిల్లాలో 32 ప్రభుత్వ సేవలు చీరాల నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.అనంతరం చీరాల ఎమ్మెల్యే ఎం. మాలకొండయ్య, చీరాల ఆర్డీవో నరసింహారావుతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్



శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు ఎం. మాలకొండయ్య, వేగేశన నరేంద్రవర్మ, ఏలూరి సాంబశివరావు, నక్కా ఆనందబాబు, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన టాకీస్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** దపోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రభుత్వ ఆస్పత్రిలో స్క్రీనింగ్ ఆగస్టు 1 నుండి 7 వరకు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు : సూపర్వైజర్ గౌరీ మండలంలోని సుదర్శన టాకీస్ అంగన్‌వాడీ కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ ఆదేశాల మేరకు,సెక్టార్ సూపర్వైజర్ గౌరీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ గౌరీ మాట్లాడుతూ..ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో తల్లిపాలపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పుట్టిన శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించడంతో పాటు,రోగనిరోధక శక్తి అద్భుతంగా పెరుగుతుందని వివరించారు.ఆరు నెలల తర్వాత నుంచి రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు అనుబంధ ఆహారంతో కలిపి తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతుందని చెప్పారు.గర్భిణులు, బాలింతలు తల్లిపాలపై ఉన్న ఎలాంటి అపోహలను నమ్మవద్దని వైద్యులు,ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తల సూచనలను మాత్రమే పాటించాలని పిలుపునిచ్చారు.తల్లిపాలు శిశువుకు



సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా, అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని,తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమం అనంతరం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని ఎస్ఏఎమ్ (తీవ్రమైన పోషకాహార లోపం), మరియు ఎమ్ఏఎమ్ (మోస్తరు పోషకాహార లోపం) ఉన్న పిల్లలను గుర్తించి,వారికి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయంతి, అనిత, హెల్పర్ సునీత, ఆశా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత వాసులకు అన్యాయం జరగదు

## ప్రత్యామ్నాయ జీ.వో లేదా చట్టం తీసుకువస్తాం:

## రాష్ట్ర జీ.సీ.సీ చైర్మన్ కిడారి శ్రావణ కుమార్ ఇంటింటి కార్యక్రమంలో భరోసా.



**అనంతగిరి మండలం. ఆగస్టు 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం.అనంతగిరి పంచాయతీ పరిధిలోని అనంతగిరి పెద్దూరు,ఎగువసోభ పంచాయతీ కొత్తవలస,హెక్టాగూడ గ్రామాల్లో ఎగువ శోభ గ్రామాకమిటి టీ.డీ.పీ అధ్యక్షులు మట్టం శ్యామ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ జీ.సీ.సీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కూటమి నాయకులు, గ్రామస్తులు, మహిళలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరంజి.సి.సి చైర్మన్ మాట్లాడుతూ కిడారి శ్రావణ్ గిరిజన ప్రజల హక్కులు, ఉద్యోగ అవకాశాల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనిస్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీ.వో 275. అమలులోకి ప్రవేశపెట్టి గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీ.వో నెం.3ను ప్రవేశపెట్టి గిరిజనులకు ఉద్యోగ రక్షణను కల్పించారని తెలిపారు.వై.ఎస్సా.ర్సీ.పీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోజీ.వో నెం. 3 రద్దయినా, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయకుండా గిరిజన ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గిరిజన ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా జీ.వో నెం. 3.కు ప్రత్యామ్నాయంగా కొత్త జీ.వో లేదా చట్టాన్ని తీసుకురావడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిరిజన సంఘాలు, మేధావులు, నిపుణులతో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని సమగ్ర విధానాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హత గల కుటుంబానికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అప్పారావు, తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర. జనసేన మండల అధ్యక్షుడు మురళి, మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్, టీ.డీ.పీ సీనియర్ నాయకులు బిడ్డ దేముడు, జంపరంగి దేముడు, నూకరాజు, సుందర్రావు, బిడ్డ లక్ష్మణరావు, హరి, బాకా నగేష్, రంజిత్, మాజీ జెడ్పిటి.సి సమరెడ్డి గురువులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్రావు. మహిళా నాయకులు మండల మహిళా అధ్యక్షురాలు నిర్మల, రోజా, జనసేన వీర మహిళా రత్నప్రియతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత వృత్తి భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక

- ఏపియం లు గురుగుబెల్లి శ్యామలరావు, ఆర్ రామ్మూర్తి
- చేనేత వాడలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం
- చేనేత కార్మికులకు శాలువాతో సత్కారం







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** భారత్ లో వ్యవసాయ రంగం తరువాత అత్యధిక జనాభాకు జీవనోపాధిగా నిలుస్తున్న రంగం చేనేత రంగం . చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవాన్ని పురష్కరించుకుని శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలో చేనేత వాడలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డి.ఆర్.డి. ఏ పీడీ ఆదేశాల మేరకు ఏపియంలు గురుగుబెల్లి శ్యామల రావు ,ఆర్ రామ్మూర్తి వెలుగు సిబ్బంది స్వయంగా చేనేత కార్మికుల కుటుంబాల వద్దకు వెళ్ళి ప్రతిభావంతులైన చేనేత కార్మికులకు శాలువాతో సత్కరించి చేనేత వాడలో పండుగ వాతావరణం నెలకొల్పారు. చేనేత శిల్పాలను చేనేత కార్మికుల మెడలో వేసి చేనేత వృత్తికి తమ మద్దతు చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత వృత్తి అనేది భారతదేశ సంస్కృతి , సాంప్రదాయానికి ప్రతీక అని తెలిపారు. చేనేత కుటుంబాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జాతీయ దినోత్సవ సందర్భంగా వారి వద్దకే వెళ్లి వారి సమస్యలు స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందన్నారు. చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు యువతను కూడా చేనేత రంగం వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ లు మురళీ రాజేశ్వరీ అకౌంటెంట్ పద్మావతి , పి. ఓ జ్యోతి ,వి. ఓ , ఏ లు యశోద ,రోహిణి , రాజు ,కృష్ణవేణి , వరలక్ష్మి , భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్య చెరువులో దుర్గమ్మ తల్లి సత్తెమ్మతల్లి అమ్మ వార్ల అంగరంగ వైభవంగా బోనాల జాతర






**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు శ్రీ దుర్గమ్మ తల్లి సత్తెమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయం నందు జనసేన నాయకులు బాలిపల్లి రాంబాబు ఆధ్వర్యంలో బోనాలు జాతర మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం పట్టణ ఇంచార్జ్ డా చిక్కాల వరలక్ష్మి రమణా రావు జనసేన నాయకులు సురవరపు సురేష్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బాలిపల్లి రాంబాబు మాట్లాడుతూ జగ్గయ్య చెరువు శ్రీ దుర్గమ్మ తల్లి సత్తెమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయం నందు బోనాలు జాతర మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించామని మహిళలందరూ కలిసికట్టుగా బోనాలను తీసుకుని జగ్గయ్య చెరువు అంతా బోనాలతో తిరుగుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ పంచుతూ అనంతరం ఆలయానికి చేరుకున్నారు. పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోలుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించామని ఆలయం నిర్మించి సుమారు 9 నెలలు కావస్తుందని, మొదటిసారిగా జగ్గయ్య చెరువులో బోనాలు నిర్వహించడం చాలా ఆనందదాయకమైన అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు చిక్కాల వరలక్ష్మి మాట్లాడుతూ జనసేన నాయకులు బాలిపల్లి రాంబాబు ఆలయం నిర్మించి ఆలయానికి కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తూ, బోనాల నిర్ణయించడం చాలా ఆనందదాయకమని అలాగే పవన్ కళ్యాణ్ ఆలయ అభివృద్ధి చేయడంలో ముందు ఉంటారని దానికి నిదర్శనం పిఠాపురం ఆలయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆయల ధర్మకర్త బాలిపల్లి రాంబాబు, జగ్గయ్య చెరువు వార్డు ఇన్చార్జిలు సూరంపూడి లక్ష్మీపతి, చంద్రశేఖర్,గౌతు రాజా,గాది కోటేశ్వర రావు, వనం వీరబాబు,ఎద్దాడ కిషోర్, మణికంఠ, జి.వాసు, జి.సాయి,మధు,జనసేన వీర మహిళలు అధిక సంఖ్యలో మహిళలు జగ్గయ్య చెరువు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## వైయస్సార్ సిపి నాయకురాలు శ్యామలను కలిసిన పామిడి సూరి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన జిల్లా వైఎస్ఆర్సిపివైఎస్ఆర్సిపి యూత్ ప్రధాన కార్యదర్శి బోయ సూరి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో వారి నివాసంలో కలవడం జరిగింది. గుంతకల్ నియోజకవర్గం సమస్యలపై శ్యామల తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వి. మురళి నాయక్ మరియు అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి,యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి కలవడం జరిగినది.

## ఆమదాలవలసలో నేడు డీఎస్సీ దగాపై రిలే నిరాహార దీక్ష కార్యక్రమం

- మండల పార్టీ కేడర్ హాజరు కావాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**డీఎస్సీ 2025లో జరిగిన అక్రమాలపై చంద్రబాబు సర్కార్ ను నిలదీస్తూ నేడు శనివారం నాడు వైఎస్సార్సీపీ పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమదాలవలస లో వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద నిర్వహించే రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పొందూరు మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి పిలుపునిచ్చారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ 2025 పై సీబీఐ విచారణ జరిపించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఫీజ్ రియాంబర్స్మెంట్ బకాయిలు నిరుద్యోగ భృతి తక్షణమే ప్రకటించాలని పలు అంశాలపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండల జెడ్పీటీసీలు , ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు , రాష్ట్ర నియోజకవర్గ జిల్లా మండల కార్యవర్గ అనుబంధ సంఘ సభ్యులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ బలోపేతం

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి**

**హాలహర్విలో నూతన ఎంఈఓ కార్యాలయం ప్రారంభం**



**హాలహర్వి/హోళగుంద,ఆగస్టు 07,ప్రజా జ్యోతి న్యూస్ -** కూటమి ప్రభుత్వ హాయంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ మరింత బలోపేతం అయిందని ఆలూరు టిడిపి ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు.హాలహర్వి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీమతి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మండలంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికంగానే సత్వరమే పరిష్కరించడానికి ఈ నూతన కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు విద్యాశాఖ అధికారులతో కలిసి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టీడీ టీకాల పంపిణీ

**డిఫ్తీరియా, టెటనస్ వంటి వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరి**

**-- వైద్యులు**





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఆగస్టు 07::** గోకవరం మండలం లోని గోకవరం నందుగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్య సిబ్బంది డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణలో విద్యార్థినీ, విద్యార్థులకు టి. డి. వాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. ఎస్.సుధాకర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు అందరూ ఈ టీకాలు తీసుకోవాలని తెలిపారు మరియు అందరికీ భవిష్యత్ లో ఇది ఉపయోగకారిగా ఉంటుందన్నారు. డా. తిరన్ ఈ కార్యక్రమం మండలంలో మొత్తము ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో జరుపబడుతుందని మరియు 5సం. పిల్లలకు డి.పి. టి వాక్సిన్, 10నుండి 16సం. వయసు గల వారికి టి. డి వాక్సిన్ ఇస్తారన్నారు. మండలంలో అన్ని స్కూల్స్ లో ఆగస్టు ఒకటి నుండి ఈనెల ఏడవ తేదివరకు కార్యక్రమం జరుగుతుంది అన్నారు.ఈ టీకా వల్ల పిల్లలు డిఫ్తీరియా, పెర్టుసిస్, టెటనస్ రాకుండా ఉపయోగ పడుతుందన్నారు. ఈ రోజు కార్యక్రమం లో ఎమ్. ఎల్. హెచ్. పి. మోనిక, ఏ. ఎన్. ఎమ్ లు విశ్వనాధం, అమ్మాజీ, ఎమ్. పి. హెచ్. ఏలు పవన్, రమణ ఆశాలు కళా శాల సిబ్బంది పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు పవన్ కల్యాణ్ అండదండలు

**: ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబు**

**చేనేత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతర కృషివార వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించాలి**

**తాటిపర్తిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలుచేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన ప్రముఖులు**





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** చేనేత రంగానికి, చేనేత కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కల్యాణ్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రబాబు స్పష్టం చేశారు. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచడం ద్వారానే అద్భుతమైన మన సంప్రదాయ చేనేత పరిశ్రమను పరిరక్షించుకోగలమని, అలాగే కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చవచ్చని ఆయన పేర్కొన్నారు.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కాకినాడ జిల్లా వెనుకబడిన తరగతుల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, సమాజానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.

**సంస్కృతికి ప్రతీక చేనేత రంగం: నాగేంద్రబాబు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మాట్లాడుతూ.. చేనేత రంగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, అది దేశ సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ చర్యలు తీసుకుంటోందని, వీటికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో చేనేత వస్త్రాలను భాగం చేసుకోవాలని, కనీసం వారంలో ఒక రోజైనా చేనేత దుస్తులు ధరించి కార్మికులకు ఆర్థికంగా అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

**కార్మికుల శ్రమను గౌరవించడం మన బాధ్యత: జనసేన నాయకులు**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చేనేత అనేది మన భారతీయ మూలాలకు, కళా నైపుణ్యానికి నిదర్శనమన్నారు. రాత్రి పగలు కష్టపడి అద్భుతమైన వస్త్రాలను సృష్టించే చేనేత కార్మికుల శ్రమను గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆధునీకరించడానికి, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడానికి తీసుకుంటున్న చర్యలు కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు.చేనేత రంగం మరింత అభివృద్ధి చెందాలని, చేనేత కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ వక్తలు చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరు కిషోర్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ, ప్రముఖ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, బుర్ర దివ్యరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, చేనేత కార్మికులు, మహిళలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉరుకుంద గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయ అధికారి శేషాద్రి






**కౌతాళం, ఆగస్టు 07 ప్రజా జ్యోతి** రైతన్న మీకోసం కార్యక్రమం కింద ఎల్ నీ నో యొక్క ఎఫెక్ట్ని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఉరుకుంద గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా నుంచి శ్రీనివాసులు నాయక్ ఏడి ఎనిమల్ హస్బెండ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ప్రణీత ఆర్ఎస్కే అసిస్టెంట్ ఊరుకుంద మరియు వెటర్నరీ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రతి రైతును కలుసుకొని వారి యొక్క పంట సమగ్రతను వేసినా పంట యొక్క ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని తదుపరి పిఎండిఎస్ కార్యక్రమము సురేష్ కుమార్ పొలంలో వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శేషాద్రి మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పాల్గొనడం జరిగింది.

# బద్వేల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి




**గోపవరం ఆగస్టు 7 ప్రజా జ్యోతి న్యూస్.....** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్ఎల్ నినో ప్రభావంతో వర్షపాతానికి నోచుకోని బద్వేల్ నియోజకవర్గాన్ని అత్యంత కరువు నియోజకవర్గంగా ప్రకటించి తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టాలని మరియు శ్రీశైలం డ్యాం నుండి బ్రహ్మ సాగర్ కు నీటిని వదిలి పోరుమామిళ్ల బద్వేల్ చెరువులను నీటిని నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ ఎలిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కార్యాలయంలో నీ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పాలకుల నిర్లక్ష్యం కారణంగా బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక వెనుకబాటుకు గురైందని, బద్వేల్ అభివృద్ధికి నిధుల సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నదని దీనికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎల్ నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేక బద్వేల్ నియోజకవర్గంలో కరువు ఛాయలు నెలకొన్నాయని తక్షణమే బద్వేల్ నియోజకవర్గంలోని మండలాలను తీవ్ర కరువు మండలాలుగా ప్రకటించి కరువు నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో రైతాంగం ఇప్పటికే పంటలు వేయడానికి సిద్ధపడ్డారని తక్షణమే శ్రీశైలం డ్యాం నుండి బ్రహ్మ సాగర్ కు నీటిని వదిలి తద్వారా బద్వేలు పోరుమామిళ్ల చెరువులను నీటి తో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. 2019లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం సోమశిల వెనుక జలాలను బద్వేల్ పెద్ద చెరువుకు తరలించి అట్లూరు గోపవరం బద్వేల్ మండలాల్లోని 33 చెరువులకు నీరు అందించాలని ఇచ్చిన జీవో నెంబర్ 197కు తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించి కూటమి ప్రభుత్వానికి బద్వేల్ రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లో రైతాంగ చైతన్య యాత్రలను చేపట్టనున్నామని, ఈ యాత్రలో పాలకుల నిర్లక్ష్యాన్ని రైతాంగానికి వివరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నామని ఆయన తెలుపుతూ, ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యాన్ని విడనాడి బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సాధించి చూపాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బద్వేల్ నియోజకవర్గ కార్యదర్శి పి చంద్రమోహన్ రాజు, జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, విజయరావు, సంజీవ రాయుడు, జయరామరాజు, నారాయణ, చంద్రపాల్, పి వెంకటేశు, రమణ తదితరులు పాల్గొన్నారు

## కూటమి పాలనలో రాష్ట్ర పురోగతి

**- రెండేళ్ల అభివృద్ధి , సంక్షేమం ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**కూటమి పాలనతోనే రాష్ట్ర పురోగతి సాధ్యపడుతుందని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధి , మేదర వీధులలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి సంక్షేమం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఆమె స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అందించిన సంక్షేమాన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ అటు అభివృద్ధి , ఇటు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. అదేవిధంగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిదుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్త భాస్కర రావు , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వీఆర్వోపై వచ్చిన ఆరోపణలు నిరాధారం రెవెన్యూ శాఖ

**భూ వివాదంపై ప్రత్యేక సర్వే నివేదిక అనంతరం తదుపరి చర్యలులి**

**కాకినాడ, ఆగస్టు 7: (ప్రజా జ్యోతి )** కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో సర్వే నెం.166కు సంబంధించిన భూ వివాదంపై ఇటీవల రెండు దినపత్రికల్లో ప్రచురితమైన కథనాలపై రెవెన్యూ శాఖ వివరణ ఇచ్చింది.ఆంధ్రజ్యోతి దినపత్రికలో "వీఆర్వో వైఖరిపై కలెక్టరుకు ఫిర్యాదు" శీర్షికతో ప్రచురితమైన కథనంలో తిమ్మాపురం వీఆర్వో ఏకపక్షంగా వ్యవహరించి కారచర్ల చంద్రికకు పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించారని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని అధికారులు తెలిపారు. రీ-సర్వేకు ముందే కారచర్ల చంద్రిక పేరుపై మ్యూటేషన్ పూర్తై, పట్టాదారు పాసుపుస్తకం జారీ అయిందని, అనంతరం రీ-సర్వేలో కొత్త పట్టాదారు పాసుపుస్తకం కూడా అందజేసినట్లు విచారణలో తేలిందన్నారు. అదే భూమికి సంబంధించి సూర్యుడు దినపత్రికలో కారచర్ల చంద్రిక చేసిన ఆరోపణల నేపథ్యంలో కూడా రెవెన్యూ అధికారులు స్పందించారు. భూ వివాదంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే బృందం క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక సమర్పించినట్లు వెల్లడించారు. ప్రత్యేక సర్వే నివేదిక ప్రకారం వివాదాస్పద భూములకు ఆనుకుని ఉన్న జాతీయ రహదారి ఎల్‌పీఎం షేప్ ఫైల్ కరెక్షన్ చేయాల్సి ఉందని, ఇందుకు సుమారు రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. షేప్ ఫైల్ కరెక్షన్ పూర్తైన అనంతరం తుది విస్తీర్ణాల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు పేర్కొన్నారు.అంతవరకు ఇరు పక్షాలు ఎలాంటి వివాదాలకు దిగకుండా ప్రస్తుతం ఉన్న హద్దుల్లోనే కొనసాగాలని జిల్లా కలెక్టర్ మౌఖికంగా ఆదేశించినట్లు రెవెన్యూ శాఖ వెల్లడించింది. దీంతో పత్రికల్లో ప్రచురితమైన ఆరోపణలకు భిన్నంగా, వ్యవహారం ప్రస్తుతం అధికారుల పరిశీలనలో ఉందని స్పష్టం చేశారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం

**ఆగస్టు 7ను ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కసాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు**





**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** పేదల కోసం ఉచిత కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకం వెనుక మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఉద్యమ స్ఫూర్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటమే కారణమని పేర్కొంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కసాపురం గ్రామంలోని కసాపురం ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవా న్ని ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా కసాపురం ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల మాజీ అధ్యక్షులు రాజు మాదిగ, మండల మాజీ ఉపాధ్యక్షుడు మంజునాథ్ మాదిగ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు గుండె జబ్బులకు వైద్యంతో అందించేందుకు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆరోగ్య చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. 2004లో గుండె జబ్బులతో బాధపడుతున్న నసీమ అనే బాలికకు వైద్యం కోసం జరిగిన పోరాటం ఆరోగ్యశ్రీ సాధన ఉద్యమానికి నాంది పలికిందని తెలిపారు. పేద చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు భారీ ర్యాలీలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఆరోగ్యశ్రీ పథకం అమలవ్వడానికి మార్గం సుగమైందమన్నారు. అనంతరం అప్పటి ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత గుండె వైద్య నిర్ధారణ శిబిరాలు నిర్వహించి, కార్పొరేట్ ఆస్పత్రుల సహకారంతో పేద చిన్నారులకు, పేద ప్రజలకు ఉచిత గుండె ఆపరేషన్ అందించాలనే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం రూపకల్పనలో మందకృష్ణ మాదిగ పాత్రను ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ప్రతి పేద కుటుంబానికి ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందేలా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు మండలం మాజీ అధ్యక్షుడు రాజు మాదిగ, గుంతకల్లు మండల మాజీ ఉపాధ్యక్షుడు మంజునాథ్ మాదిగ, కసాపురం గ్రామం అధ్యక్షుడు మోహన్ మాదిగ, కసాపురం గ్రామం ఉపాధ్యక్షుడు రమేష్ మాదిగ, పవన్ సాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్ సేవలను కొనియాడిన సీఎం

**సీఎం ప్రశంసలతో బాపట్ల పోలీసులకు మరింత ఉత్సాహం**

**మహిళల భద్రత. గంజాయి నిర్మూలనలో రాష్ట్రానికే ఆదర్శమన్న చంద్రబాబు**



**బాపట్ల ఆగస్టు 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీసు శాఖ పనితీరుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ప్రశంసలు లభించాయి. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనలో రాష్ట్ర సగటును మించి ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొంటూ జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కీప్ ఇట్ అప్ అంటూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండలం కొత్తపేటలో నిర్వహించిన నేతన్న సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, శాంతిభద్రతల పరిరక్షణలో బాపట్ల జిల్లా పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. మహిళలపై నేరాల నియంత్రణలో రాష్ట్ర సగటు కంటే రెండు శాతం అధిక పురోగతి, గంజాయి రవాణా, విక్రయాల అరికట్టడంలో 2.64 శాతం మెరుగైన ఫలితాలు సాధించడం పోలీసు శాఖ కృషికి నిదర్శనమన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ఇదే పట్టుదల కొనసాగించాలని సూచించారు.మరోవైపు, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగియడంపై జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పర్యవేక్షణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లు ఫలించాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## నేడు రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సాయనికి కృతజ్ఞతలు**

**జిన్నూరు, కొమ్ముచిక్కాల, మట్టపర్రు పెనుమదం, వద్దిపర్రు గ్రామాల్లో సిసి రహదారి నిర్మాణం**



**పోడూరు, (ప్రజాజ్యోతి), - ఆగస్టు -07 :** రాష్ట్ర జలవనుల అభివృద్ధిశాఖ మంత్రి, పాలకొల్లు హ్యాట్రిక్ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రజా సమస్యల పరిష్కారం కృషి, సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని టిడిపి పోడూరు మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు తెలిపారు.పోడూరు మండలం జిన్నూరు, కొమ్ముచిక్కాల, మట్ట పర్రు పెనుమదం, వద్దిపర్రు గ్రామాల్లో సిసి రహదారి నిర్మాణాలకు రూ.50 లక్షల నిధులతో శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు టిడిపి పోడూరు మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. పోడూరు మండలంలోని ఐదు గ్రామాలలో రూ 10 లక్షల చొప్పున సిసి రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసే కార్యక్రమానికి టిడిపి జనసేన బిజెపి నాయకులు అభిమానులు ఆయా గ్రామాల ప్రజలు తప్పక హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కోడ్‌తో జర్నలిస్టుల మధ్యగొడవపెడుతున్న ప్రభుత్వ అధికారులు (ఏపీజేపీఎస్)



**డోన్( ప్రజా జ్యోతి) ఆగస్టు 7** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి రాష్ట్ర ,నియోజకవర్గ కమిటీ శుక్రవారం సమావేశమై,జర్నలిస్టుల గుర్తింపు కార్డులకు కోడ్ విధానాన్ని అమలు చేయడం పేరుతో మీడియా ప్రతినిధుల స్వేచ్ఛను నియంత్రించే చర్యలకు పాల్పడకూడదని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ పరిరక్షణ సమితి (ఆ్రాజీూా) రాష్ట్ర అధ్యక్షుడు శివరామయ్య అన్నారు. జర్నలిస్టుల భద్రత, హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, అనవసర ఆంక్షలు విధించే విధానాలను పునఃపరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ, జర్నలిస్టుల పై అనుమానాస్పద దృష్టితో కాకుండా, ప్రజలకు సమాచారాన్ని చేరవేసే బాధ్యతగల వృత్తిగా ప్రభుత్వం గుర్తించాలని ఞ= కోడ్ పేరుతో అదనపు పరిమితులు విధిస్తే జర్నలిస్టులవిధి నిర్వహణకు ఆటంకం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మణిధర్ మాట్లాడుతూజర్నలిస్టుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కోశాధికారి కే శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను పరిరక్షించడంప్రభుత్వ బాధ్యత(క్యూఆర్,కోడ్ )పెడితే జర్నలిస్టుల మధ్య స్నేహబంధం చెడిపోతుందని జర్నలిస్టులో ఐక్యతగా ఉండాలంటే జర్నలిస్టుకు స్వేచ్ఛ అవసరమని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కలెక్టర్, ఎస్పీ, ప్రభుత్వం, మరొకసారి పునర్ ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షుడు శివరామయ్య చారి, నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే నాగరాజు, సలహాదారుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శులు సుధాకర్, విజయ్,కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, జయకర్, అధ్యక్షులు మనిధర్, జెర్మియా,సహాయ కార్యదర్శి ప్రసాద్ యాదవ్, రంగన్న గౌడు,యాగంటి అంజి, గిరి,మహేష్, సుధాకర్, పృథ్వీరాజ్, రంగారెడ్డి పాత్రికేయులు పాల్గొన్నారు,

# ఎటపాకలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తనిఖీలు!

**పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో సమగ్ర పరిశీలన**

**అనీమియా బాధితులకు తక్షణమే వైద్యం అందించాలని ఆదేశం**

**పోషకాహారం, హక్కుల అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**కమిషన్ సభ్యులు గాంధీబాబు, శ్రీనివాసమూర్తి**



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమిషన్ సభ్యులు.



కే.ఎన్.పురం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషన్ సభ్యులు.



సెయింట్ ఎన్స్ హై స్కూట్‌లో విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహిస్తున్న కమిషన్ సభ్యులు.

**ఎటపాక, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గాంధీబాబు, శ్రీనివాసమూర్తి శుక్రవారం ఎటపాక మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శించి బాలల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రమాణాలు, ఆరోగ్య సేవలు, పోషకాహార సమర్థవంతమైన అమలుపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు.

### సజెషన్ బాక్స్, 1098 నంబర్ తప్పనిసరి!

ముందుగా సెయింట్ ఎన్స్ హై స్కూల్‌ను సందర్శించిన కమిషన్ సభ్యులు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల ఉల్లంఘనలను కమిషన్ అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ప్రతి విద్యాసంస్థలోనూ విద్యార్థుల సలహాల కోసం 'సజెషన్ బాక్స్' ఏర్పాటు చేయాలని, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్‌ను అందరికీ కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు.

### ఎన్ఆర్‌సీకి పౌష్టికాహార లోప బాధితుల తరలింపు

అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, చిన్నారులకు అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పోషకాహార వితరణను పరిశీలించారు. పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను వెంటనే పోషకాహార పునరావాస కేంద్రం (ఎన్ఆర్‌సీ)కి తరలించి మెరుగైన వైద్యంతో పాటు ప్రత్యేక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### భోజనం, వసతిపై ప్రత్యేక దృష్టి

కే.ఎన్.పురం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వసతి, పరిశుభ్రత, మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం నల్లకుంట ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆహార మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే సహించేది లేదని స్పష్టం చేశారు.

### రక్తహీనతపై స్పందించిన కమిషన్

తనిఖీల సందర్భంగా పలువురు విద్యార్థులు రక్తహీనత (అనీమియా)తో బాధపడుతున్నట్లు కమిషన్ సభ్యులు గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంటనే పాఠశాలకు వచ్చి విద్యార్థులకు పూర్తిస్థాయి రక్త పరీక్షలు చేసి తగిన చికిత్స, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. "పిల్లలకి సురక్షితమైన, ఆరోగ్యవంతమైన, నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత. నాణ్యమైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవల అమలులో ఎలాంటి అలసత్వాన్ని కమిషన్ ఉపేక్షించదు" అని తెగేసి చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి (ఎంఈవో) సరియం రాజులు, ఎటపాక సీడీపీఓ అరుణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం మండలంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభం







**ఎల్‌నినో ప్రభావానికి రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**మండల వ్యవసాయ అధికారి సి.హెచ్, దేవి**

**తక్కువ నీటితో పండే పంటల సాగుకు సూచనలు**

**ప్రకృతి వ్యవసాయంలో సీడ్ బాల్స్ వినియోగంపై శిక్షణ**

**కూనవరం, ఆగస్టు 7: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండలంలోని కరకగూడెం రైతు సేవా కేంద్రం పరిధిలో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి సి.హెచ్. దేవి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాల వ్యవధిలో, తక్కువ నీటితో పండే అపరాలు, నువ్వులు, కందులు వంటి పంటలను సాగు చేయడం మంచిదని సూచించారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీడ్ బాల్స్ (విత్తన గుళికలు) తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ విత్తన గుళికలను భూమిలో విత్తడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా స్వల్ప వర్షానికే మొలకెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి నరేంద్ర, కారక సాంబయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏజెన్సీ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం

**ఏజెన్సీ ప్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వినతి**

**రాజధానిలో సీఎస్ జి. వీర పాండియన్‌ను కలిసిన తుష్టి జోగారావు**



**కూనవరం, ఆగస్టు 7, ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. వీర పాండియన్‌కు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. వినతిపత్రంలో ప్రధానంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో నాలుగో స్టాఫ్ నర్సును నియమించడం, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఐటిడిఏ రంపచోడవరం మరియు చింతూరు డివిజన్‌లలో యూడీసీ పోస్టులను మంజూరు చేయడం, పోలవరం జిల్లా కూనవరం పీహెచ్‌సీలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించడం వంటి డిమాండ్లను ప్రస్తావించారు. అదేవిధంగా గ్రామ సచివాలయ ఏఎన్ఎమ్‌ల ప్రమోషన్లలో ఏజెన్సీ మహిళా ఉద్యోగులకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 104, 108 మరియు ఎస్ఎన్‌సీయూ సిబ్బంది నియామకాలను ఐటిడిఏల ఆధ్వర్యంలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఏజెన్సీ ప్రాంత ఉద్యోగుల సంక్షేమం, వైద్య సేవల బలోపేతం లక్ష్యంగా మరికొన్ని సమస్యలను కూడా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు తుష్టి జోగారావు తెలిపారు.

# ప్రజల గుండెల్లో చోటు... ప్రతి ఇంటికీ చేరుతున్న ప్రజా నాయకుడు

**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**

**బేతంచెర్ల:ఆగష్టు 7,(ప్రజా జ్యోతి)**తెలుగుదేశం పార్టీ చేపట్టిన 2 ఏళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి –ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 12వ రోజు బేతంచర్ల పట్టణంలోని 14వ వార్డులోని వడ్డేపేట, బేగర్‌పేట, దుర్గపేట ప్రాంతాల్లో ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఇంటికి చేరుకుని ప్రజలతో మమేకమవుతున్న ఆయన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ , ఎస్ఐ రమేష్ బాబు, మండల టిడిపి కన్వీనర్



ఉన్నం ఎల్ల నాగయ్య , ఉన్నం సుధాకర్ , బుగ్గన ప్రసన్న లక్ష్మి కర్నూలు అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి ,కృష్ణవర్ధన్ రెడ్డి మేకల నాగరాజు ఎండూరి మహేష్ , బుగ్గన ప్రభాకర్ రెడ్డి , భీమేశ్వర్ రెడ్డి , రూబెన్ , కౌన్సిలర్ రాంగోపాల్ బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాల రికార్డుల తనిఖీ చేపట్టిన ఎస్సై లక్ష్మీకాంతం

**ప్రత్తిపాడు-కిర్లంపూడి రోడ్డులో వాహనాల తనిఖీలు**



**కాకినాడ జిల్లా ఆగస్టు 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు–కిర్లంపూడి ప్రధాన రహదారిలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తదితర రికార్డులను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై లక్ష్మీకాంతం సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో పామిడి లో జోరుగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 6,7 వార్డులలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జోరుగా నిర్వహించారు.. ఈసందర్భంగా టీడీపీ నాయకులు వార్డులలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచిని వివరించారు.. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీ లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమం లో కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, బొమ్మ మోహన్ కృష్ణ,కరూరు శివ శంకర్, జాఫర్ సాదిక్, చల్లా రామకృష్ణ, కరూరు హరికృష్ణ,చీమల రాము, ఓబుళ కృష్ణ, మండ్ల శీనా,రాజన్న, దశరద, హుస్సేన్ పీరా,ట్యాంకర్ బాషా, బాబా వలి, 4వ వార్డ్ రవి,పురుషోత్తం,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2, ఉపాధ్యాయురాలు వాగ్వాదం

**హొళగుంద, ఆగస్టు 7,ప్రజా జ్యోతి న్యూస్ –** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంఈఓ 2, ప్రధానోపాధ్యాయుడు,హిందీ పండిట్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు వాగ్వాదానికి దిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. హిందీ ఉపాధ్యాయురాలు మహిళ కావడంతో రాత్రి సమయంలో ఒక ఉపాధ్యాయుడిని మా ఇంటికి ఎందుకు పంపించారు అని, ప్రధానోపాధ్యాయుడుతో హిందీ ఉపాధ్యాయురాలు ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాత్రి సమయంలో మరో ఉపాధ్యాయుడికి ఫోన్ చేసి, పుస్తకాలు వచ్చాయని గది తాళాలు ఉపాధ్యాయురాలు వద్ద ఉన్నాయని, తీసుకుని రమ్మని చెప్పడంతో, ఆయన గురువారం అర్ధరాత్రి 1 గంటల సమయంలో, హిందీ ఉపాధ్యాయురాలు ఇంటి ప్రహరి గేట్ దూకి తాళాలు కోసం వెళ్లి, తలుపులను కొట్టినట్లు తెలిపారు. ఇదే విషయమై శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వాగ్వాదానికి దిగారు. ఎంత అవసరమైనా



రాత్రి వేళలో ఇంటికి ఎలా పంపుతారు అని, ప్రధానోపాధ్యాయుడిపై అగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంపై గ్రామ పెద్దలు, పాఠశాల కమిటీ చైర్మన్ చర్చించి సద్దుమణిగించినట్లు తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు విద్యాబోధనను అందించే ఉపాధ్యాయులు ఈ విధంగా పాఠశాలలో గొడవలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోనే పెద్ద పాఠశాలగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా వ్యవస్థ పై దృష్టి సారించి విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

**కత్తిపూడి సీతారామ కళాశాలలో విద్యార్థులకు డీపీటీ, టిడి టీకాల నిర్వహణ...**

**శంఖవరం,ఆగస్టు 7,(ప్రజాజ్యోతి న్యూస్):** జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక టీకా కార్యక్రమంలో భాగంగా రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో కత్తిపూడి సీతారామ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రత్యేక టీకా డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డీపీటీ 2వ బూస్టర్, టిడి10 సంవత్సరాలు, టిడి 16 సంవత్సరాలు టీకాలను అర్హత ప్రకారం అందజేశారు. డిఫ్తీరియా, పెర్టుసిస్ (కోరింత దగ్గు), టెటనస్ వంటి ప్రమాదకర అంటువ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్యాధికారి డాక్టర్ అర్చన తెలిపారు. టీకాలపై ఉన్న అపోహలను వీడి ప్రతి అర్హత కలిగిన విద్యార్థి తప్పనిసరిగా టీకా తీసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికే సాధారణ టీకాల కార్యక్రమంలో సంబంధిత టీకాలు పొందిన వారు మళ్లీ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో 95 శాతానికి పైగా టీకా కవరేజీ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం




ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టిందన్నారు. టీకా కార్యక్రమానికి ముందు అర్హులైన విద్యార్థులను గుర్తించడం, ఖఔ×చీ పోర్టల్‌లో నమోదు చేయడం, తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం అందించడం, అవసరమైన టీకాలు, వైద్య సామగ్రిని సిద్ధం చేయడం వంటి ఏర్పాట్లను వైద్యశాఖ సమర్థవంతంగా నిర్వహించింది. ప్రతి టీకా కేంద్రంలో అత్యవసర వైద్య కిట్‌ను అందుబాటులో ఉంచి కార్యక్రమాన్ని పర్యవేక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు.. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

**మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం**

**దువ్వూరు,ఆగస్టు07 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో తల్లిపాల వారోత్సవాలు మండల స్థాయిలో ప్రాజెక్టు సి.డి.పి.ఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సి.డి.పి.ఓ ముంతాజ్ బేగం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాము అని,తల్లిపాల విశిష్టతను తెలుపుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు త్రాగించడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డ మధ్య ప్రేమానుబంధం పెరుగుతుందని,ముర్రుపాలు బిడ్డ కు మొదటి టీకా,మొదటి ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలి వేరే ఇతర ఆహారాలని ఇవ్వకూడదని, బిడ్డ కు ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారం ఇవ్వాలని తెలిపారు, బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటవి రాకుండా ఉంటాయని, గర్భాధారణ సమయం నుండి పోషక విలువలతో కూడినటువంటి ఆహారాన్ని తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యంతో ప్రసవించడం, మరియు ప్రసవానంతరం కూడా పండ్లు, కూరగాయలు ఆకుకూరలు, పాలు,ప్రోటీన్లు అధికంగా



ఉండే ఆహారాన్ని తీసుకోవడం వలన ప్రతి తల్లి ప్రసవించిన తర్వాత ఎటువంటి సంకోచము లేకుండా ప్రశాంతంగా బిడ్డకు పాలు ఇచ్చేలా ప్రతి బిడ్డ ఆరోగ్యకరంగా ఎదిగేలా చూసుకోవాలని, అలాగే అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు, ఆరు నుంచి మూడు సంవత్సరముల పిల్లలకు, అంగన్వాడీ కేంద్రంకు వస్తున్నటువంటి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్నటు వంటి పౌష్టిక ఆహారము గురించి ప్రభుత్వం నుండి వస్తున్నటు వంటి ఫోన్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పి.హెచ్.సి నుండి రాజగోపాల్, సూపర్వైజర్స్ సౌజన్య ,కళావతి ,గర్భవతులు, బాలింతలు, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు,ఏ.ఎన్.ఎం పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తాళ్లపూడి మండల కార్యవర్గ సమావేశం



**తాళ్లపూడి, ఆగస్టు 7 , ప్రజాజ్యోతి న్యూస్** జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో తాళ్లపూడి మండల కార్యవర్గసమావేశం నిర్వహించడం జరిగినది .జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో పార్టీ తరుపున 30 శాతం పోటీ చేయమని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ప్రతిఒక్కరు పార్టీ ఆదేశానుసారం కష్టపడి పార్టీని బలోపేతం చెయ్యాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ ప్రవేశపెట్టిన ప్రతీ ఒక్క పథకం ప్రజలలో మామేకమై వివరించాలని తెలిపారు. తరువాత భారీగా పలువురు యువత పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ ,జనరల్ సెక్రటరీ గోకవరపు జితేంద్ర రవి మండల ఇంచార్జి వాసు , సీనియర్ నాయకురాలు ఇమ్మని అనసూయ, మండల ఉపాధ్యకుడు వేలుగుబంటి బాలకృష్ణ ,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కిలాని రమణ మరియు పలువురు మండల , జిల్లా స్థాయి నేతలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని.



**పోడూరు.ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 7.**ఆచంట నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 59 మంది పేద కుటుంబాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 27లక్షల 66వేల 970 రూపాయల విలువైన చెక్కులను ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పోడూరు మండలంలోని కొమ్ముచిక్కాలలో తమ కార్యాలయం వద్ద శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, వైద్య చికిత్సలకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వైద్య చికిత్స కు ముఖ్యమంత్రి సహాయనిది పొందటానికి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పితాని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కూటమికి చెందిన మండల, గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెండేళ్ల అభివృద్ధి --సంక్షేమాన్ని ఇంటింటికీ వివరిస్తున్న టీడీపీ నాయకులు



**నందవరం, అగస్ట్ 07(ప్రజాజ్యోతి ):** ముగతి గ్రామంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు శుక్రవారం ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మగతి ఈరన్న గౌడ్, నందవరం మండల ఆర్గనైజింగ్ అసిస్టెంట్ ముగతి భార్గవ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, చాకలి రామకృష్ణ, వెంకటేష్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి, మోష, సుధాకర్, రాజేష్, ఈ. వెంకటేష్ గౌడ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ - ఎమ్మెల్యే పుట్టా

**సంక్షేమ నిధి ద్వారా 1,00,000/- రూ చెక్కు అందచేత**



**దువ్వూరు,ఆగస్టు07 ( ప్రజా జ్యోతి )** మండలం పరిధి లోని మనేరాం పల్లె గ్రామానికి చెందిన దివంగత కోట రామచంద్రారెడ్డి గారు కొన్నేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అందించిన సేవలను గుర్తిస్తూ,పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా వారి కుటుంబానికి 1,00,000/- రూ ఆర్థిక సహాయ చెక్కును శుక్రవారం అందజేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందించిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ఈ సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కోట రామచంద్రారెడ్డి సేవలను ఎమ్మెల్యే స్మరించుకుంటూ, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## : ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





**బేతంచర్ల, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి)**తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 2 ఏళ్ల నమ్మకం -సంక్షేమం, అభివృద్ధి - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బేతంచర్ల మండల పరిధిలోని గోర్లగుట్ట , హెచ్చు కొట్టాల గ్రామాలలో విజయవంతంగా కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే కోట్ల స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు, సూచనలను ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఎండూరి మహేష్ రఘు కులొత్తమరావు ,కర్నూలు అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, ఉన్నం సుధాకర్ , తిరుమలేశ్ చౌదరి , నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లొడ్డ శేఖర్, టైలర్ రాముడు పుట్టపాశం వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, యంగన్న, రాము రవి, నారాయణ, వల్లంపాడు వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనంతగిరి. కొత్తవలస గ్రామాలలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఇంటింటి ప్రచారం





**అనంతగిరి మండలం. ఆగస్టు 7. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ప్రతి ఇంటికి సంక్షేమం. ప్రతి ఊరికి అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. అనంతగిరి కొత్తవలస. గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర. ఎగువసభ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్. అనంతగిరి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుడు మొసియా రంజిత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన రెండేళ్ల నమ్మకం. అభివృద్ధి.సంక్షేమం వంటి ఇంటింటి కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ పాల్గొని మొదటగా కొత్తవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త గమ్మెల రమేష్ ఇంటి వద్దకు వెళ్లి ఇంటింటి కార్యక్రమం చేపట్టి కూటమి ప్రభుత్వం ప్రవేశం పెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు. తల్లికి వందనం. దీపం పథకం 2. స్త్రీ శక్తి. అన్నదాత సుఖీభవ తదితర పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా అందుతున్నాయని స్థానిక ప్రజలు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వడంతో చైర్మన్ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలని పేద ప్రజలు అభివృద్ధి చెందిన నాడే పథకాలకు విలువ ఉంటుందని సూచించారు. కొత్తవలస గ్రామంలో 40 ఇళ్లులు ఉండగా ప్రతి ఇంటికి వెళ్లి పథకాల యొక్క విలువలను వివరించి సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ప్రజలను కోరారు. అదేవిధంగా అనంతగిరి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమం పాల్గొని ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలు గూర్చి ప్రజలు ప్రజలను నేనుగా కలిసి అడిగి తెలుసుకు ఉన్నారు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన చాలా బాగుందని పథకాలు సక్రమంగా అందుతున్నాయని గిరిజన మహిళలు చైర్మన్ కు తెలపడంతో సంతోషం వ్యక్తం చేశారు గ్రామంలో ఇతర సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని చైర్మన్ శ్రావణ కుమార్ కోరగా అనంతగిరి గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మంచినీటి సమస్య తీర్చేందుకుగాను ప్రభుత్వంలో లక్షలది రూపాయలు ఖర్చుపెట్టి మంచి నీటి బోరు తవ్వించి అసంపూర్తిగా విడిచిపెట్టారని సమస్య పరిష్కరించాలని కోరగా పరిష్కరిస్తాన్ని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆసుపత్రి కాలనీవాసులకు డ్రైనేజీ.మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని గిరిజన మహిళ మంజుల ఫిర్యాదు చేయగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. హెబ్బా గూడ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు.ఎగువ శోభ పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామ్ లు కోరగా తక్షణమే చైర్మన్ స్పందించి సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జి.సి.సి చైర్మన్ ఇంటింటి కార్యక్రమం లో భాగంగా అనంతగిరి. కొత్తవలస గ్రామాలలో పర్యటించడం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలలో నూతన ఉత్తేజ కనబడింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు బుజ్జి బాబు. మాజీ ప్రధాన కార్యదర్శి ఆనంద్. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అప్పారావు. మాజీ జెడ్పిటిసి గురువులు. పార్టీ నాయకులు బిడ్డ లక్ష్మణ్. మండల యూత్ అధ్యక్షుడు శ్యామ్. ఎగువ శోభ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ . సీనియర్ నాయకుడు జంప్రింగ్ దేముడు. మాజీ ఎంపీటీసీ సూకరాజు కివర్ల. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి . బి.జె.పి ఉపాధ్యక్షుడు సిహెచ్ సింహాద్రి. జనసేన వీర మహిళ రత్న ప్రియ. మండల మహిళా అధ్యక్షురాలు నిర్మల. పిశా కమిటీ అనంతగిరి అధ్యక్షుడు ధనేశ్వరరావు. అనంతగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు సోమల భీమన్న. అనంతగిరి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి పాంగి అర్జున్. రాష్ట్ర లేబర్ డైరెక్టర్ జోగులు. ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్రావు. సీనియర్ నాయకుడు బిడ్డ దేవుడు. గన్నెల రమేష్. మండల పార్టీ నాయకులు నెగల సుందర్రావు. బాకా నగేష్. జగన్ బాబు. కల్ రాజు. మష్యా రంజిత్. స్థానిక ప్రజలు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్...స్పందించిన అధికారులు





**దువ్వూరు,ఆగస్టు07( ప్రజా జ్యోతి )** 'పందుల బెడద తొలగించండి ' అంటూ ఆగస్టు 05 వ తేదీన ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన వార్తపై శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి స్పందించారు.మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధ్యని తొలిగించి, బ్లీచింగ్ ఫౌడర్ ని చల్లారు.అనంతరం పందుల యజమానులతో మాట్లాడి తమ పందుల పట్టుకొని వెళ్లాలని,లేకుంటే పందులు పట్టేవారితో పట్టించడం జరుగుతుందని తెలిపారు.వారికి రెండు రోజులు గడువు ఇచ్చినట్లు సమాచారం.దింతో కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## డోన్,రూరల్ పోలీస్ స్టేషన్ సీఐరాకేష్, ఎస్సైమమత,కేసులపై కఠినమైన శిక్షలు ఉంటాయి,

**డోన్ ( ప్రజా జ్యోతి) ఆగస్టు 7** డోన్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నారుల్లా కోర్టులో విచారణకు వచ్చిన రూరల్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఙబిఆ ఒ ఙబిఆ కేసులో రెస్పాండెంట్స్ అయిన

1)ఎ. రమేష్ వయసు 48 సంవత్సరాలు,

2)బి సూరన్న వయసు 52 సంవత్సరాలు, శుక్రవారం కోర్టు ఇరువురికి ఒక్కొక్కరికి10,000 వేలుచొప్పున జరిమానా, రెండు రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలు డ్రైవర్ ప్రాణాలతో పాటు, విద్యార్థులు, అమాయక ప్రజల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినా,వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరుపరుస్తాము. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి.ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ కఠిన మైన చర్యలు తీసుకుంటుంది,ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం, ఇతరుల కోసం




మద్యం సేవించి వాహనాలు నడపరాదని డోన్ రూరల్ పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## జి.సి.సి చైర్మన్ శ్రావణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికి తిలకం దిద్దిన అనంతగిరి. కొత్తవలస గిరిజన మహిళలు.



**అనంతగిరి మండలం. ఆగస్టు 7. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి కొత్తవలస గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమంలో భాగంగా పర్యటన నిమిత్తం శుక్రవారం నాడువిచ్చేసిన రాష్ట్ర గిరిజన జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు రెండు గ్రామాల గిరిజన మహిళలు ఘనంగా స్వాగతం పలికి నుదుటన తిలకం దిద్దారు మీ రాక మాకు ఎంతో సంతోషం కలిగించిందని మీ రాకతో పార్టీ అభివృద్ధికి సహకరిస్తామని పేదలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వం ఒక్కటేనని ప్రజల వద్దకు పాలనంటే కూటమి ప్రభుత్వానిదేనని కొనియాడారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయం సాధించాలని కోరారు. ఎగువ సోభ గ్రామపంచాయతీ ప్రజలు. గిరిజన మహిళలు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామ్ సారధ్యంలో అంకితభావంతో పార్టీకి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్యామ్.రంజిత్. రమేష్. శంకర్రావు నరేంద్ర. లక్ష్మణ. బుజ్జిబాబు ఆనందరావు. సుందర్ రావు.నగేష్ అప్పారావు. జోగులు. నారాజి దయానిధి. తదితర నాయకులు గిరిజన మహిళలుపాల్గొన్నారు.

## వైసిపి నాయకులు రాజకీయ ఉనికి కోసమే 2025 డీఎస్సీ పై అక్రమ ఆరోపణలు




**గుంతకల్లు ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** 2025 మెగా డీఎస్సీ నిర్వహణ మరియు నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్ఆర్సీపీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు వైఎస్ఆర్సిపి రాజకీయ ఉనికి కోసమే దీక్షలు చేస్తున్నారని గుంతకల్లు టిడిపి నాయకులు అన్నారు. శు క్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు వైసిపి నాయకులు చేస్తున్న దీక్షలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ కౌన్సిలర్ లు అంజి, విద్యా రాణి, సుధాకర్, టిడిపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 2025 డిఎస్సి పరీక్షలు పారదర్శకంగా జరిగాయని, మెగా డీఎస్సీ నియామక నిర్వహణలో వైఎస్ఆర్సిపి చేస్తున్న ఆరోపణలు అసత్య ఆరోపణలని అని అలా అక్రమాలు జరిగింటే గుంతకల్లుకు చెందిన టిడిపి సానుభూతి పరులు అయిన ప్రభావతి అనే మహిళకు ఉద్యోగం ఇచ్చేవారుమని అన్నారు. వైసీపీ నాయకులు అనవసరంగా ప్రజలను, విద్యార్థులను, నిరుద్యోగు లను తప్పుదోవ పట్టిస్తున్నా రని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి మైనార్టీ నాయకులు గుజిరి మహమ్మద్ ఖాజా, లక్ష్మీనారాయణ, చికెన్ జగన్నాథ్, మండల అధ్యక్షులు రామన్న చౌదరి, నగర దోన రవికుమార్, రాయల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదా ఘాతంతో ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి

### పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, వార్డెన్ సస్పెన్షన్



**వేలేరుపాడు : 07 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** విద్యుత్తాఘాతం తో వేలేరుపాడు మండలం శివాకాశీపురంలోని ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థిని మృతి చెందిన సంఘటన శు క్రవారం ఉదయం సుమారు 6 గంటల సమయం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్టంరెడ్డిపాలేనికి చెందిన కెచ్చల లక్ష్మిపార్వతి (13) వేలేరుపాడు మండలం శివాకాశీపురం ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. శుక్రవారం ఉదయం పాఠశాల కిటికీపై బట్టలు అరబెట్టేందుకు వెళ్ళింది. ఆ క్రమంలో కిటికీకి విద్యుత్ తీగ ఆనుకుని ఉండటంతో కిటికీపై బట్టలు వేయగానే షాక్కు గురయ్యింది,ఉపాధ్యాయులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో గిరిజన ప్రజాసంఘాల నాయకులు మృతదేహం తో పాఠశాలకు చేరుకొని పాఠశాల ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు,50 లక్షలు, 5 ఎకరాల పొలం, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు,ఉద్యోగులను శాశ్వతంగా తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, ఐ టీ డి ఏ పీవో రాములు నాయక్, డిడి జగన్నాధరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పాఠశాల వార్డెన్ ను, హెడ్ మాస్టర్ ని బాధ్యులను చేస్తూ విధులనుంచి తొలగించారు. అంతే కాకుండా హామీలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆదివాసి సంఘాల నాయకులు ఆందోళనను విరమించుకున్నారు, బాధితులకు పాఠశాల ఉపాధ్యాయులు 50 వేలు ఆర్థిక సహాయాన్నిఅందించారు.తదనానంతరం విద్యార్థిని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# గొల్లప్రోలులో 'ఇంటింటా తెలుగుదేశం' శంఖారావం

: బూత్ ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు!

టీడీపీ కార్యాలయంలో అట్టహాసంగా అవగాహన సదస్సుక్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సుబ్బారావు పిలుపు

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఘన నివాళులు.. శుభాకాంక్షలు




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు, తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నియోజకవర్గం లో పార్టీని అప్రతిహతంగా ముందుకు తీసుకెళ్లేందుకు గొల్లప్రోలు పట్టణంలో 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమం సరికొత్త ఊపుతో ప్రారంభమైంది. గొల్లప్రోలు పట్టణ టీడీపీ కార్యాలయంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన బూత్ ఇన్‌చార్జిల అవగాహన సదస్సు పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. పట్టణ టీడీపీ అధ్యక్షులు, డైనమిక్ లీడర్ గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఒక విజయవంతమైన సమర శంఖారావాన్ని తలపించింది. క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే ధ్యేయంగా, 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశంపై బూత్ ఇన్‌చార్జిలకు సుబ్బారావు అత్యంత సమర్ధవంతంగా దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్ పరిధిలో పార్టీ జెండాను రెపరెపలాడించే బాధ్యతను కార్యకర్తలకు వివరిస్తూ, వారిలో నూతనోత్తేజాన్ని నింపారు.

**పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే అసలైన వెన్నుముక: గుండ్ర సుబ్బారావు**

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ప్రసంగిస్తూ.. తెలుగుదేశం పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే అసలైన సైనికులని, పార్టీ విజయాల్లో వారి పాత్ర అమోఘమైనదని కొనియాడారు. "నాయకత్వం ఎంత బలంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమయ్యే కార్యకర్తలే పార్టీకి అసలైన బలం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రతి బూత్ ఇన్‌చార్జ్ తమ పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించాలని, ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అద్భుతమైన సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి పౌరుడికీ అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా టీడీపీ క్యాడర్ కదలాలని పిలుపునిచ్చారు.

**నేతన్నల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది:**

ఇదే వేదికపై జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్ర సుబ్బారావు చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. చేనేత రంగాన్ని కాపాడుకోవడం మన సాంస్కృతిక బాధ్యత అని ఆయన అన్నారు. కష్టజీవులైన చేనేత కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి, నేతన్నల ఆర్థికాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరింత ప్రోత్సాహం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సమన్వయంతోనే సమర విజయం:**

సదస్సు అనంతరం బూత్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సుబ్బారావు ప్రత్యేకంగా సమావేశమై పార్టీ అంతర్గత బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టబోయే ప్రజాపోరాటాలు, సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు నాయకులంతా విభేదాలు పక్కనబెట్టి సమన్వయంతో, ఒకే తాటిపై పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో , బూత్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, భారీ సంఖ్యలో ఉత్సాహవంతులైన కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు. సుబ్బారావు పిలుపుతో గొల్లప్రోలు టీడీపీ శ్రేణులు సరికొత్త ఎనర్జీతో ప్రజల్లోకి దూసుకుపోయేందుకు సమాయత్తమయ్యాయి.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే సత్యప్రభ**

**--పంటల బీమాతో ఆర్థిక భద్రత**

**-- రైతులకు ఎల్‌నినోపై అవగాహన కల్పించాలని ఏవో జోకా అమృతకు సూచన**

**--'రైతన్నా మీకోసం'లో భాగంగా కార్యక్రమం**



**కాకినాడ జిల్లా ఆగస్టు 7 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా సూచించారు. వ్యవసాయశాఖ, ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్తిపాడులో 'ఎల్‌నినో ప్రభావం--నివారణ కార్యాచరణ ప్రణాళిక' కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టుకోవడంతో పాటు వ్యవసాయ,వాతావరణ శాఖల సూచనలను పాటించాలన్నారు.పంట మార్పిడి,అంతర పంటల సాగు వంటి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి రైతు ప్రదానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మండల వ్యవసాయాధికారి జోకా అమృత మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో సాగులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వరి సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం సంభవించినప్పుడు బీమా రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు.వ్యవసాయ సలహాలు,సందేహాల నివృత్తి కోసం 155251 టోల్‌ఫ్రీ నంబరును?? సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఖాదీ బోర్డు వైస్‌చైర్మన్ కొమ్ముల కన్నబాబు, తహసిల్దార్ ఎం సూర్యప్రభ, ఒమ్మంగి సొసైటీ చైర్మన్ సత్యంశెట్టి సీతబాబు,కూటమి నాయకులు తటవర్తి సుబ్బారావు,చక్కపల్లి మందేశ్వరరావు, జంకల ఫకీర్, జువ్విన తిరుపతిరావు, ఎర్ర బత్తుల గోవిందునాయుడు రావూరి తాతాజీ,వ్యవసాయశాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# రైతన్నల సాగు ఖర్చులు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం



**-ఎమ్మెల్యే సత్యప్రభ**

**--రైతులకు అద్దెకు ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లు**

**--వెలుగు ఆధ్వర్యంలో యాంత్రీకరణకు ప్రోత్సాహం..**

**కాకినాడ జిల్లా ఆగస్టు 07(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రైతన్నల సాగు ఖర్చులు తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ రైతులకు అవసరమైన సమయంలో ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లు అద్దెకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు,ఏలేశ్వరం, శంఖవరం,రౌతులపూడి మండలాలకు ప్రభుత్వం సమకూర్చిన ట్రాక్టర్లను పంపిణీ చేశారు.రైతులు వ్యవసాయ పనుల కోసం సొంతంగా ట్రాక్టర్లు,వివిధ రకాల పనిముట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా వాటిని అద్దె ప్రాతిపదికన వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.దుక్కి దున్నడం,పొలం సిద్ధం చేయడం,విత్తనాలు వేయడం,కలుపు నివారణ,పంట కోత తదితర పనులకు అవసరమైన యంత్ర పరికరాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాగు పనులు సులభతరం అవుతాయన్నారు.చిన్న,సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉండేలా వెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా అధిక అద్దెలు చెల్లించాల్సిన పరిస్థితి లేకుండా రైతులకు అందుబాటు ధరల్లో ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లు, ఇతర యంత్ర పరికరాలను అద్దెకు అందించడం ద్వారా సాగు వ్యయం తగ్గుతుందన్నారు.గ్రామస్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించి రైతులకు సకాలంలో యంత్ర సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.రైతన్నల సంక్షేమం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్మల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వెన్నా శివ, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్,ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి గంటిమళ్ల రాజ్యలక్ష్మి,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,బీజేపీ నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్,కూటమి నాయకులు బద్ది రామారావు,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,ధర్మవరం,లింగంపర్తి,కత్తిపూడి సొసైటీ అధ్యక్షులు దాసం శేషారావు,పెంటకోట మోహన్, గాబు కృష్ణమూర్తి, మిరియాల శీను,అడ్డాల త్రిమూర్తులు జువ్విన తిరుపతిరావు,వెలుగుల నాని,బొల్లు చిన్నా,బొండాడ నారాయుడు,బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,యర్రాబత్తుల గోవిందు నాయుడు,జిగటాపు సూరిబాబు,యిటంశెట్టి భాస్కర్ బాబు,మదినే దొరబాబు,ఏవో జోకా అమృత,నాలుగు మండలాల ఏపీఎంలు వెంకట్,శ్రీనివాసరావు, సత్యనారాయణ వెలుగు సిబ్బంది,పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎం.ఎస్. ఏం.ఈ రుణ సదుపాయాలపై అవగాహన

**- సెంట్రల్ బ్యాంక్ లో క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో గల సెంట్రల్ బ్యాంక్ లో ఎం.ఎస్. ఎం.ఈ ( సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమలు ) లకు రుణ సదుపాయాలపై అవగాహన కల్పించేందుకు ఎం.ఎస్.ఎం.ఈ క్రెడిట్ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బోర నారాయణ రావు మాట్లాడుతూ కస్టమర్లతో మాట్లాడి వారి వ్యాపార అవసరాలు అవసరాల గురించి వివరాలు తెలుసుకున్నారు. చిన్న , మధ్య తరహా వ్యాపారాలు అభివృద్ధి చెందేందుకు బ్యాంకు ద్వారా అందుబాటులో ఉన్న వివిధ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాపార విస్తరణా ,కొత్త యూనిట్ల ఏర్పాటు అవసరమైన పెట్టుబడుల కోసం ఏం.ఎస్. ఎం.ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హత కలిగిన వారు రుణాలు కోసం దరఖాస్తు చేసుకునే విధానం అవసరమైన పత్రాలు బ్యాంకు నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆర్థిక సహాయం



**జంగారెడ్డిగూడెం (వేలేరుపాడు ): 07 ఆగస్ట్ జంగారెడ్డిగూడెం: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివ రామ్ )**వేలేరుపాడు మండలం శివకాశిపురం హాస్టల్‌లో ఈరోజు శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి సందర్శించారు.విద్యార్థిని మృతదేహాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. విద్యార్థిని కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థిని మృతి అత్యంత విషాదకరమైన ఘటన అని, ఈ ఘటనతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు.విద్యార్థుల భద్రత విషయంలో సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు మేచినేని సంజయ్, శివరామ్,భాను, చంటి, వంశీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావాలపై రైతులకు అవగాహన సదస్సు...

**వ్యవసాయ రంగం అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన..**



**శంఖవరం: ఆగస్టు 7 (ప్రజా జ్యోతి న్యూస్)** ఏలేశ్వరం మండలం లోని పేరవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) ప్రభావాలపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు వేమగిరి ధర్మారత్నం సత్యానందం, మాజీ ఎంపీటీసీ కర్రి సుబ్బారావు, ఇరిగేషన్ డైరెక్టర్ ఏలూరు రాంబాబు, అవసరాల సూర్యప్రకాశరావు, కర్రీ సూర్యప్రకాశరావు, మొలుగు రవి, మోర్త నాగేశ్వరరావు, బర్ల అర్జునుడు, డేగల సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా యానిమల్ హస్బండ్రీ శాఖ అధికారి బి. దొరబాబు మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ పరిస్థితుల్లో అసాధారణ మార్పులకు కారణమయ్యే ప్రధాన ప్రక్రియల్లో ఎల్ నినో ఒకటని వివరించారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడి, వర్షపాతం, ఉష్ణోగ్రతలు, తేమ, నీటి లభ్యతపై గణనీయమైన ప్రభావం చూపుతుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు కురవకపోవడం, కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదు కావడం, తీవ్ర ఉష్ణోగ్రతలు, నీటి కొరత, చెరువులు ఎండిపోవడం వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని చెప్పారు. ఈ ప్రభావం వ్యవసాయంతో పాటు చేపలు, రొయ్యల పెంపక రంగంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పొదుపు చర్యలు చేపట్టడం, పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు పాటించడం, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం, పశుసంవర్ధక రంగంలోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే చెరువులు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గిపోవడం, నీటిలో కరిగిన ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం వల్ల చేపలు, రొయ్యలకు వ్యాధులు సోకే అవకాశం పెరుగుతుందని వివరించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, విలేజ్ రెవెన్యూ అధికారి, సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతుల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇస్తూ ఎల్ నినో ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనే మార్గాలపై అవగాహన కల్పించారు.



## ‘బేబీ’ కాంబినేషన్ రిపీట్: ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యల ‘ఎపిక్’ రిలీజ్ డేట్ ఫిక్స్!

టాలీవుడ్ యువ హీరో ఆనంద్ దేవరకొండ, కథానాయిక వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్’. ‘బేబీ’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత ఈ విజయవంతమైన కాంబినేషన్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో సినిమాపై మొదటినుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సాయి సౌజన్య, నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ హిట్ వెబ్ సిరీస్ ’90స్ -- ఎ మిడిల్ క్లాస్ బయోపిక్’తో గుర్తింపు పొందిన ఆదిత్య హాసన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ ఒక కొత్త పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. అత్యంత అందమైన ప్రయాణాలు చాలా సాధారణ క్షణాలతోనే ప్రారంభమవుతాయి అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. అయితే విజయ్ దేవరకొండ నటించిన రణబాలి సినిమా కూడా సెప్టెంబర్‌లోనే విడుదల కాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఈ రెండు సినిమాలు ఒకేసారి విడుదల అయితే అన్నదమ్ములు తొలిసారి బాక్సాఫీస్ వద్ద పోటీపడబోతున్నారు. అయితే రష్మిక మందన్నాకు గాయం కావడంతో రణబాలి వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



## టాలీవుడ్‌లో రితికా నాయక్ హవా..

### ‘కొరియన్ కనకరాజు’ విజయంతో పెరిగిన క్రేజ్!

టాలీవుడ్ యంగ్ అండ్ బ్యూటీఫుల్ హీరోయిన్ రితికా నాయక్ ప్రస్తుతం టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం ‘కొరియన్ కనకరాజు’ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ చిత్రంలో చైత్ర అనే మోడరన్ పాత్రలో కనిపించిన రితికా నాయక్ తన అద్భుతమైన అభినయంతో పాటు అందచందాలతో కుర్రకారును ఎంతగానో ఫిదా చేస్తున్నారు. తెరపై ఆమె లుక్స్, పెర్ఫార్మెన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే కెరీర్ ప్రారంభం నుండి వరుస విజయాలను సొంతం చేసుకుంటూ వస్తున్న ఈ అమ్మడు, టాలీవుడ్‌లో తిరుగులేని ‘గోల్డెన్ హ్యాండ్’ లేదా ‘లక్కీ ఛార్మ్’ అనే ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అశోక వనములో అర్జున కల్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రితికా నాయక్, ఆ తర్వాత వచ్చిన చిత్రాలతోనూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరచుకున్నారు. ఏ పాత్రనైనా తన సహజమైన నటనతో రక్తికట్టించగల నటిగా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీకి, ఇప్పుడు టాలీవుడ్‌లో వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. సినిమాల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తూ, కథాబలమున్న పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న రితికా నాయక్ భవిష్యత్తులో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు




## హాలీవుడ్ రేంజ్‌లో అల్లు అర్జున్ ‘రాకా’ ముంబైలోనే ఆ భారీ షెడ్యూల్!

అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘రాకా’ షూటింగ్ ప్రస్తుతం ముంబై కేంద్రంగా శరవేగంగా జరుగుతోంది. హాలీవుడ్ రేంజ్ టెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ముంబైలోనే కొన్ని ప్రత్యేక సెట్లు వేసి కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇటీవల కుటుంబంతో కలిసి వెకేషన్‌కు వెళ్ళొచ్చిన అల్లు అర్జున్, హైదరాబాద్‌లో అభిమానులను కలిసిన తర్వాత తిరిగి ముంబై సెట్స్‌లో జాయిన్ అయ్యారు.

అయితే అసలు ప్లాన్ ప్రకారం ఈ చిత్రానికి సంబంధించి ఒక ముఖ్యమైన షెడ్యూల్ దుబాయ్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇరాన్-యుద్ధం కారణంగా భద్రతా కారణాల రీత్యా దుబాయ్ షెడ్యూల్‌ను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. దీంతో దర్శకుడు అట్లీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, దుబాయ్‌లో జరగాల్సిన షూటింగ్‌ను కూడా ముంబైలోనే భారీ సెట్లు నిర్మించి పూర్తి చేస్తున్నారు. వేర్వేరు లొకేషన్ల చుట్టూ తిరగకుండా, ఒకే ప్రాంతంలో ప్రత్యేక సెట్లు వేసి షూటింగ్‌ను శరవేగంగా ముగిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఆమె తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను దాదాపుగా పూర్తి చేసుకున్నారు. దీపికా ప్రెగ్నెంట్ కావడంతో ఆమెకు సంబంధించిన పార్ట్‌ను అట్లీ ముందుగానే ప్లాన్ చేసి కంప్లీట్ చేశారు. మరోవైపు, ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ బాధ్యతలను ఒక ప్రముఖ హాలీవుడ్ స్టూడియో నిర్వహిస్తోంది. వారి సాంకేతిక అవసరాలకు తగినట్లుగా ముంబైలో ఒక భారీ సౌండ్ స్టేజ్‌ను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ భారీ సెట్లు, హాలీవుడ్ టెక్నీషియన్ల భాగస్వామ్యం, నటుల భారీ రెమ్యునరేషన్ల కారణంగా ‘రాకా’ బడ్జెట్ ఊహించిన దానికంటే ఎక్కువే అవుతోందని బాలీవుడ్ మీడియా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,